RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 361 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 20 గురువారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# తెలంగాణ బడ్జెట్ 2025-26

# రూ. 3,04,965 కోట్ల అంచనా



### ఆర్థిక వృద్ధి రేటు, తలసరి ఆదాయం

ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర జీఎస్‌డీపీ రూ. 16,12,579 కోట్లుగా ఉండగా, వృద్ధి రేటు 10.1 శాతంగా నమోదైంది. ఇది జాతీయ స్థాయి వృద్ధి రేటు (9.9%) కంటే ఎక్కువగా ఉంది. 2024-25లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 3,79,751 ఉండగా, ఇది 9.6% వృద్ధి రేటును చూపిస్తోంది. దేశ స్థాయిలో తలసరి ఆదాయం రూ. 2,05,579 ఉండగా, వృద్ధి రేటు 8.8%గా ఉంది.

### ఆదాయం, ఖర్చులు, రుణ భారం

సొంత పన్నుల ఆదాయం – రూ. 1,45,419 కోట్లు
కేంద్ర పన్నుల వాటా – రూ. 29,899 కోట్లు
పన్నేతర ఆదాయం – రూ. 31,618 కోట్లు
కేంద్రం నుంచి గ్రాంట్లు – రూ. 22,782 కోట్లు
రుణాలు – రూ. 69,639 కోట్లు
ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మొత్తం అప్పు – రూ. 5,04,184 కోట్లు (జీఎస్‌డీపీలో 28.1%)

హైదరాబాద్: తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం శాసనసభలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3,04,965 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయానికి రూ. 2,26,982 కోట్లు, మూలధన వ్యయానికి రూ. 36,504 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణను వచ్చే 10 ఏళ్లలో 1,000 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిమాణం 200 బిలియన్ డాలర్లు," అని తెలిపారు.

### ప్రధాన పథకాలు, అభివృద్ధి లక్ష్యాలు

ప్రభుత్వం ఇప్పటికే మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత కింద పెన్షన్ పంపిణీ వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రజలకు జవాబుదారీతనంతో పాలన సాగిస్తామని, గత ప్రభుత్వ పాలనలో సమస్యలు ఎదుర్కొన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

### పన్నుల ద్వారా ఆదాయం

స్టాంపులు, రిజిస్ట్రేషన్లు – రూ. 19,087 కోట్లు
ఎక్సైజ్ శాఖ ఆదాయం – రూ. 27,623 కోట్లు
అమ్మకపు పన్ను – రూ. 37,463 కోట్లు
వాహన పన్ను – రూ. 8,535 కోట్లు

రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు న్యాయం చేసే విధంగా ఈ బడ్జెట్ రూపొందించామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా సంక్షేమానికి రూ.75,259 కోట్లు

**వ్యవసాయానికి తగ్గిన కేటాయింపులు**
**ఆరు గ్యారెంటీలకు రూ.56,084 కోట్లు**
**తెలంగాణ జీఎస్‌డీపీ 16,12,579 కోట్లు**
**గతేడాదితో పోలిస్తే వృద్ధి రేటు 10.1 శాతం**
**తెలంగాణలో తలసరి ఆదాయం 3,79.751 కోట్లు**
**గతేడాదితో పోలిస్తే వృద్ధి రేటు 9.6 శాతం**
**జాతీయ సగటుతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 1.8 రెట్లు ఎక్కువ**

సంక్షేమం, అభివృద్ధి అనే జోడు గుర్రాలతో సుపరిపాలనా రథాన్ని పరుగులు పెట్టించాలన్న లక్ష్యం.. ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించే వ్యూహం.. తెలంగాణ రైజింగ్-2050 స్ఫూర్తి మంత్రంతో.. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అసెంబ్లీ ఉభయ సభల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను రూ.3,04,965 కోట్ల అంచనాలతో ప్రకటించింది.2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 2,91,159 కోట్లతో పద్దును ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. ఈసారి దానిని రూ. 13,806 కోట్లను పెంచింది. కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిచ్చింది. ఆరు గ్యారెంటీలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు పెద్దఎత్తున నిధులను కేటాయించింది.

ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమానికి కలిపి రూ. 75,259 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. అంతేకాదు ప్రతి పథకంలో మహి ళలకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొంది. ఆరు గ్యారెంటీలకు రూ. 56,084 కోట్లను ప్రతిపాదించింది.

ఫ్యూచర్ సిటీ, పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన, స్పీడ్ ప్రాజెక్టులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే పూర్తిచేయాలని సంకల్పించింది. ఈ మేరకు మున్సిపల్ పట్టణాభివృద్ధి సంస్థకు రూ.17,677 కోట్లను కేటాయించింది. అలాగే, గతేడాది రుణమాఫీ ఉన్నందున వ్యవసాయం, కార్పొరేషన్ డిపార్ట్‌మెంట్‌కు రూ.49,383 కోట్లను కేటాయించిన సర్కారు ఈసారి రుణమాఫీ లేనందున వ్యవసాయ శాఖకు రూ.24,439 కోట్లు మాత్రమే కేటాయించింది. అలాగే, ఇరిగేషన్, హౌసింగ్, పోలీస్, పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి, విద్యా, వైద్య, ఆరోగ్య శాఖ, రోడ్డు, భవనాల విభాగంతో పాటు ఇతర ప్రాధాన్య శాఖలకు స్వల్పంగా నిధులను పెంచింది.

### రూ. 8,06,298 కోట్లకు అప్పులు..



గతేడాది కంటే ఈసారి అప్పులను పెంచుకోవాలని సర్కారు భావించింది. గతేడాది రూ. 49,255.41 కోట్ల రుణాన్ని తీసుకోవాలని ప్రభుత్వం ప్రతిపాదించగా.. ఈసారి రూ.69,639 కోట్లను తీసుకో వాలని ప్రతిపాదించింది. ఇది రాష్ట్ర జీడీపీలో 28.1 శాతం కావడం గమనార్హం. అంటే గతేడాది కంటే ఈసారి అద నంగా రూ. 20,383. 59 కోట్లను సర్కారు అప్పుగా తీసుకోనుంది.

ఈ ఏడాది తీసుకునే అప్పులతో ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోని రుణాలు రూ.5,04,814 కోట్లుకు చేరు కుంటాయి. గ్యారంటీల కింద ఇదివరకు ఉన్న అప్పు రూ.3,01, 484 కోట్లు. ఈ రెం డు కలిపితే.. మొత్తం అప్పులు రూ.8,06, 298 కోట్లుకు చేరుతాయి. అదనంగా అప్పులను తీసుకోవాలని ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించింది.

రెవెన్యూ రాబడి గతేడాది రూ.2,02,107. 69 కోట్లు ఉండగా.. ఈసారి రూ.2,29,720.62 కోట్లుగా సర్కారు పేర్కొంది. మూలధన వ్యయం గతేడాది రూ.1,96,218.98 కోట్లుగా చెప్పిన ప్రభు త్వం ఈసారి రూ.2,26,982.29 కోట్లుగా అంచనా వేసింది. ద్రవ్యలోటు 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.54,009.74 కోట్లుగా ఉంటుందని సర్కారు పేర్కొంది. వడ్డీల కింద రూ.19,369.02 కోట్లు చెల్లించాలని బడ్జెట్‌లో అంచనా వేసింది.

### సంక్షేమ రంగాలకు సర్కారు పెద్దపీట

బడ్జెట్‌లో రూ.78,582 కోట్ల కేటాయింపు

హైదరాబాద్, మార్చి 19 (విజయక్రాంతి): రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు మహిళా శిశు సంక్షేమం, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి సర్కారు భారీగా కేటాయింపులు చేసింది. ఒకవైపు వివిధ రంగాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూనే.. మరోవైపు సంక్షేమ రంగాలకు పెద్దపీట వేసింది.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని సంక్షేమాలకు కలిపి మొత్తం రూ.78,582 కోట్లు కేటాయించారు. గతం కంటే

2

# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్



హైదరాబాద్, మార్చి 20: ప్రఖ్యాత అమెరికన్ మల్టీనేషనల్ ఫుడ్ చైన్ కంపెనీ మెక్‌డొనాల్డ్స్ కార్పొరేషన్ తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చింది. మెక్‌డొనాల్డ్స్ చైర్మన్ సీఈవో క్రిస్ కెంజిన్స్కితో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమావేశమై చర్చలు జరిపారు. ఫలితంగా, మెక్‌డొనాల్డ్స్ సంస్థ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ) ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా పలువురు రాష్ట్రాలు మెక్‌డొనాల్డ్స్ పెట్టుబడుల కోసం పోటీ పడుతున్నా, హైదరాబాద్‌లోని అనుకూలమైన వాతావరణం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, రాష్ట్ర ప్రభుత్వ సహకారం తదితర అంశాల కారణంగా తెలంగాణనే ఎంపిక చేసినట్లు సంస్థ ప్రకటించింది.

### తెలంగాణలో పెట్టుబడులకు ప్రధాన కారణాలు

హైదరాబాద్‌లో గడిచిన 15 నెలల కాలంలో చోటుచేసుకున్న అభివృద్ధి, యువతకు నైపుణ్యాలను అందించేందుకు ఏర్పాటుచేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి ముఖ్యమంత్రి వివరించారు.

భారతదేశ వ్యాప్తంగా ఉన్న మెక్‌డొనాల్డ్స్ రెస్టారెంట్ ఆపరేషన్ల కోసం %×ాఖ% నుంచి శిక్షణ పొందిన యువతను ఉద్యోగాలకు ఎంపిక చేసుకోవాలని సీఎం సూచించారు.
సంస్థ అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులను తెలంగాణ రైతుల నుంచి కొనుగోలు చేస్తే, రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడుతుందని సీఎం పేర్కొన్నారు.

### హైదరాబాద్‌ను ఎంపిక చేసిన మెక్‌డొనాల్డ్స్

హైదరాబాద్ నగరంలో ఉన్న మౌలిక సదుపాయాలు, జీవన ప్రమాణాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరుల నేపథ్యంలో బెంగళూరును కాకుండా హైదరాబాద్‌ను ఎంపిక చేసినట్లు మెక్‌డొనాల్డ్స్ సీఈవో క్రిస్ కెంజిన్స్కి తెలిపారు. ప్రారంభ దశలో 2,000 మందికి ఉద్యోగాలు కల్పించి, భవిష్యత్తులో మరింత విస్తరణ చేస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్‌డొనాల్డ్స్ ఔట్‌లెట్లు ఉన్నప్పటికీ, ప్రతి ఏటా 3 నుంచి 4 కొత్త ఔట్‌లెట్లను ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. ఈ సమావేశంలో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ బిజినెస్ ప్రెసిడెంట్ స్కై అండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బానర్, జీబీఎస్ హెడ్ దిశాంత్ కైలా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం కార్యదర్శి అజిత్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తొమ్మిది నెలల ఉత్కంఠకు తెర

**సునీత పూర్వీకుల గ్రామంలో అంబరాన్నంటిన సంబురాలు**
**సురక్షితంగా దిగిన క్రూ డ్రాగన్ ఫ్రీడమ్**
**సునీతా విలియమ్స్‌తోపాటు బుచ్ విల్మోర్‌తో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు క్షేమంగా పుడమికి**
**286 రోజులు అంతరిక్షంలోనే..**
**ఫ్లోరిడా జలాల్లో దిగిన 'డ్రాగన్'**



వాషింగ్టన్, మార్చి 19: అంతరిక్షంలో చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్‌తోపాటు మరో ముగ్గురు వ్యోమగాములు బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు ఫ్లోరిడా తీరంలో సురక్షితంగా దిగారు. వీరిని అంతరిక్షం నుంచి భూమ్మీదకు తీసుకొచ్చిన స్పేస్ ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ మిషన్ తీవ్ర ఉత్కంఠ నడుమ ఎటువంటి ఆటంకం లేకుండా భూమ్మీదకు దిగింది

వీరి రాక కోసం ప్రపంచవ్యాప్తంగా అనేక మంది ఉత్కంఠగా ఎదురుచూశారు. వారం రోజుల పర్యటన కోసం నిరుడు జూన్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన సునీతా విలియమ్స్ సాంకేతిక కారణాల వల్ల 286 రోజుల పాటు అక్కడే గడిపారు.

క్రూడ్రాగన్ సముద్ర జలాల్లో దిగగానే.. రికవరీ సిబ్బంది స్పీడ్ బోట్‌లో అక్కడకు వెళ్లి.. వ్యోమనౌకను తీసుకొచ్చారు. ఆ తర్వాత ఆ వ్యోమనౌకలో ఉన్న నలుగురు వ్యోమగాములను స్పేస్ ఎక్స్ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు.

2

నగరనిజం

20 గురువారం,మార్చి,2025

## మెయిన్ పేజీ తరువాయి

బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నిరూపించుకుంది. బడ్జెట్‌లో మహిళా, శిశు సంక్షేమం, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రభుత్వం రూ.2,862 కోట్లు కేటాయించింది.

దళిత వర్గాల ప్రజల సంక్షేమం కోసం రూ.40,232 కోట్లు, గిరిజనవర్గాల అభివృద్ధికి రూ.17,169 కోట్లు కేటాయించారు. సామాజిక న్యాయం, సమానాభివృద్ధి పట్ల నిబద్ధతను నిలుపుకునేలా ఎస్సీ ఉప వర్గీకరణ చట్టం తీసుకొచ్చింది. గిరిజాన అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ఇందిరా గిరిజల వికాసం అనే ప్రత్యేక పథకంతో పోడు భూములు సాగు చేసుకునేలా గిరిజన రైతులకు సౌర ఆధారిత పంపుసెట్ల ద్వారా సాగునీటిని అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 2023 ఆర్థిక సంవత్సరంలో సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం ఖర్చు చేయాల్సిన నిధుల్లో ఎస్సీలకు సంబంధించి రూ.13,617 కోట్లు, ఎస్టీలకు సంబంధించి రూ.1,317 కోట్లను ఖర్చు చేయలేదు. ఈ వార్షిక బడ్జెట్‌లో ఆ నిధులను కూడా జమ చేసి ప్రకటించారు.

ఇక బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి రూ.11,405 కోట్లు, మైనార్టీల భద్రత, సంక్షేమానికి రూ.3,591 కోట్లు, ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ కింద సర్కార్ ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3,683 కోట్లను బడ్జెట్‌లో కేటాయించింది.

### తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం

### మంత్రి కొండా సురేఖ

యావత్ తెలంగాణ ప్రజల ఆకాం క్షలను ప్రతిబిం బిం చే విధంగా బడ్జెట్ ఉందని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అన్నా రు. ఒక వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమాన్ని సమతుల్యత చేసే విధంగా బడ్జెట్ ఉందని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరే విధంగా ఉందని తెలిపారు. ఉపాధి కల్పనకు ఊతమిస్తూ మహిళా, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచిలా ఉందని పేర్కొన్నారు.

### పేదల సంక్షేమ బడ్జెట్: వీహెచ్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల సంక్షేమానికి దిక్సూచిగా ఉం దని పీసీసీ మాజీ అధ్యక్షుడు వి. హనుమంతరావు పేర్కొన్నారు. రైతులు, యు వత, మహిళలు, దళిత, గిరిజనులతో పాటు వెనుకబడిన వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా ఉందన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు.

## మెయిన్ పేజీ తరువాయి

### కాసేపు టెన్షన్.. టెన్షన్

మంగళవారం ఉదయమే క్రూ డ్రాగన్ హ్యాచ్ మూసివేత ప్రక్రియ పూర్తయింది. ఆ తర్వాత ఐఎస్ఎస్‌తో వ్యోమనౌక అన్‌డాకింగ్ కూడా విజయవంతంగా పూర్తి కావడంతో ఇక ఎటువంటి ఇబ్బందులు లేకుండా వస్తారని అంతా అనుకున్నారు. కానీ భూ వాతావరణంలోకి వ్యోమ నౌక వచ్చిన తర్వాత అసలు సవాలు మొదలవుతుందని మొదటి నుంచే పలువురు ఖగోళ శాస్త్రవేత్తలు చెప్పిన విధంగానే జరిగింది.

భూ వాతావరణంలోకి క్రూ డ్రాగన్ ప్రవేశించిన వేగానికి ఏర్పడిన రాపిడి కారణంగా అధిక ఉష్ణోగ్రతలు ఏర్పడి వ్యోమ నౌక చుట్టూ ప్లాస్మా పేరుకుపోయింది. దీంతో కొంత సేపు ఉత్కంఠ నెలకొంది. అంతే కాకుండా కొద్ది సేపు వ్యోమనౌకతో కమాండ్ సెంటర్ కమ్యూనికేషన్ కూడా తెగిపోయింది. కానీ కొద్ది సేపటి తర్వాత మరలా వ్యోమనౌకతో కమ్యూనికేషన్ ఏర్పడటంతో అంతా ఆనందించారు.

ఇక వ్యోమనౌక సాగరానికి దగ్గరగా చేరుకోగానే రెండు పారాచూట్స్ తెరుచుకున్నాయి. ఆ పారాచూట్స్ వ్యోమనౌక వేగాన్ని తగ్గించడంలో విజయవంతం కావడంతో నౌక వేగం పూర్తిగా తగ్గిపోయి.. అది నెమ్మదిగా సముద్ర జలాల్లో దిగింది. వెంటనే అక్కడ ఉన్న రికవరీ సిబ్బంది స్పీడ్ బోట్లలో వెళ్లి వ్యోమనౌకను భూమ్మీదకి తీసుకొచ్చి.. వ్యోమనౌకలో ఉన్న వ్యోమగాములను జాగ్రత్తగా బయటకు తీశారు. అందులో నుంచి బయటకు వచ్చిన తర్వాత వ్యోమగాములు ఆనందం వ్యక్తం చేశారు.

### సునీతకు డాల్ఫిన్ల స్వాగతం..

సునీతా విలియమ్స్ భూమికి చేరుకోగానే.. మొదటగా ఆమెకు డాల్ఫిన్లు స్వాగతం పలికాయి. వ్యోమనౌక సముద్ర జలాల్లో దిగిన తర్వాత ఆ ప్రదేశంలో రికవరీ ప్రక్రియ కొనసాగుతుండగా.. అక్కడ అధిక సంఖ్యలో డాల్ఫిన్లు కనిపించాయి.

### మాటిచ్చాం.. నిలబెట్టుకున్నాం: వైట్ హౌస్

9 నెలల నిరీక్షణ తర్వాత భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ భూమ్మీదకు క్షేమంగా చేరడంపై అమెరికా అధ్యక్ష కార్యాలయం 'వైట్ హౌస్' స్పందించింది. 'అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములను భూమ్మీదకు తీసుకొస్తామని అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన మాటను నెరవేర్చారు' అని వైట్ హౌస్ ఎక్స్‌లో పేర్కొంది.

### సునీత ఓ మార్గనిర్దేశకురాలు: మోదీ

వ్యోమగామి సునీతా విలియమ్స్‌ను మార్గనిర్దేశకురాలు, ఐకాన్ అని ప్రధాని మో దీ ఆకాశానికెత్తారు. వ్యోమగాములు భూ మ్మీదకు చేరిన సందర్భంగా ప్రధాని ట్వీట్ చేశారు. 'క్రూ 9కు స్వాగతం. సునీత విలియమ్స్, క్రూ 9 సభ్యులను భూమి ఎంతో మిస్ అయింది. పట్టుదల అంటే ఏంటో వ్యో మగాములు మరోమారు మనకు చూపించారు. వారు చూపిన తెగువ కోట్లాది మంది కి స్ఫూర్తినిస్తుంది' అని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్‌ను భారత్‌కు ఆహ్వానించారు.

### అంబరాన్నంటిన సంబురాలు

సునీత పూర్వీకుల గ్రామంలో సంబురా లు అంబరాన్నంటాయి. గుజరాత్ రాష్ట్రంలో ఉన్న ఝూలాసన్‌లో సునీత పూర్వీకులు నివాసం ఉంటుండగా.. అక్కడ టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. సునీత తండ్రి దీపక్ పాండ్యా 1957లోనే ఝూలాసన్ నుంచి అమెరికాకు వలస వెళ్లారు.

### త్వరలోనే భారత్‌కు..

సునీత త్వరలోనే భారత్‌లో పర్యటించనుందని ఆమె మరదలు ఫాల్గుని పాండ్యా తెలిపారు. 'కచ్చితమైన తేదీలు చెప్పలేను. కానీ సునీత త్వరలోనే భారత్‌లో పర్యటిస్తుంది. ఈ సంవత్సరమే ఈ పర్యటన ఉండే అవకాశం ఉంది. ఆమె మా అందరికీ రోల్ మోడల్. కుంభమేళా సంబంధించిన ఫొ టోలు పంపమని అడిగారు.' అని తెలిపారు.

### సునీతకు ఈ ఇబ్బందులు తప్పవు!

గడిచిన తొమ్మిది నెలలుగా అంతరిక్షంలో గడిపిన సునీతా విలియమ్స్‌కు కొద్ది రోజుల దాకా పలు ఆరోగ్య సమస్యలు రావడం సహజమే. ఎముకలు, కండరాల సాంద్రత తగ్గిపోవడం, నిలబడటంలో సమస్యలు, దృష్టి లోపాలు, స్థిరంగా ఉండటం వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.వ్యోమగాములు అంతరిక్షంలో ఉన్నపుడు అక్కడ గురుత్వాకర్షణ శక్తి తక్కువగా ఉండటం వల్ల ఒక చోటు నుంచి మరో చోటుకి కదిలేందుకు ఎక్కువ శ్రమించాల్సిన అవసరం రాదు. కానీ భూమ్మీద మాత్రం ఏదైనా పని చేసేందుకు అక్కడికన్నా ఎక్కువగా శ్రమించాలి. వ్యోమగాముల ఎముకల్లో సాంద్రత కూడా తగ్గిపోతుంది.ఇది కూడా వారికి అనేక సమస్యలు తెచ్చి పెట్టే అవకాశం ఉంది. వారిలో ఎముకలు విరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఎముకల సాంద్రత సాధారణ స్థితికి చేరుకునేందుకు నాలుగేండ్ల సమయం కూడా పట్టే అవకాశం ఉంటుంది. ఇక కండరాల విషయానికి వస్తే అవి కూడా ఎక్కువగా బలహీనపడతాయి. రోదసిలో మనం గడిపిన సమయాన్ని బట్టి కండరాలు క్షీణించే ప్రమాదం ఉంది. ఈ లెక్కన సునీతా విలియమ్స్‌కు కండరాల సమస్యలు కూడా వేధించొచ్చు.

### దృష్టి లోపం..

వ్యోమగాములు రోదసి నుంచి భూమ్మీదకు తిరిగొచ్చాక వారికి కంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఇక వారు భూమ్మీద స్థిరంగా నడిచేందుకు ఎక్కువ రోజులు పట్టే అవకాశం ఉంది. మెదడులో గందరగోళ పరిస్థితి ఏర్పడే పరిస్థితిని 'స్పేస్ సిక్‌నెస్' అని అంటారు. దీని వల్ల వాంతులు, కండ్లు తిరగడం వంటి అనేక సమస్యలు ఏర్పడతాయి.కేవలం స్పేస్ సిక్‌నెస్ మాత్రమే కాకుండా గ్రావిటీ సిక్‌నెస్ కూడా వారిని వేధిస్తుంది. పాదాల్లో ఏర్పడ్డ మార్పుల కారణంగా వ్యోమగాములు నడిచేందుకు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అంతే కాకుండా ఇక్కడ ఉన్న రేడియేషన్ వల్ల వ్యోమగాముల శరీరంలో తెల్లరక్తకణాలు తగ్గే అవకాశం ఉంటుంది. ఇలా జరగడం వల్ల వారిలో రోగనిరోధక శక్తి చాలా మేర క్షీణిస్తుంది.

### స్పందించిన మస్క్

సునీతా విలియమ్స్ భూమ్మీదకు రావడంతో ఈ ప్రాజెక్టులో కీలక పాత్ర పోషించిన ఎలాన్ మస్క్ స్పందించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపారు. మాజీ అధ్యక్షుడు బైడెన్ వీరిని తీసుకొచ్చేందుకు ఎటువంటి ఏర్పాట్లు చేయలేదని మస్క్ ఆరోపించిన విషయం తెలిసిందే.

ఇక అధ్యక్షుడు ట్రంప్ కూడా వ్యోమగాములకు స్వాగ పలుకుతూ వారి ఫొటోలను షేర్ చేశారు. అంతరిక్షం నుంచి వచ్చిన వ్యోమగాముల ఆరోగ్యం కుదట పడ్డాక ఓవల్ ఆఫీసుకు పిలుస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు చరిత్రతాత్మకం

- మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొక్క బాల కృష్ణారెడ్డి



మొయినాబాద్,19(నగర నిజం):ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయానికి పునాదని, ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకమని మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొక్క బాల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు 42 పెంచడం, ఎన్నో ఏళ్ల ఎస్సీవర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాడం చరిత్రాత్మమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తోంది అనడానికి ఈ రెండు బిల్లులే నిద్మనమన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీవర్గీకరణ అం శాల్లో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చెరగని ముద్రవేశారని బొక్క బాల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాలుగా ఉద్యమలు జరిగాయని గుర్తుచేశారు. ఈ కేసు రాజ్యాంగ ధర్మాసనం ఎదుటకు వచ్చినప్పుడు మంత్రి దామోదర్ రాజనర్సింహ్మాతో పాటు ఎస్సీ ఎమ్మెల్యేలను ఢిల్లీకి పంపించి న్యాయపరమైన చిక్కుల్ని తొలగించడంలో సీఎం కీలకంగా వ్యవహరించారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఈ అంశంపై ఏకసభ్య కమిషన్ ను నియమిస్తూ ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. బీసీలకు విద్యాసంస్థల్లో ప్రవేశాలు, నియామకాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేన్లను 42 శాతానికి పెంచుతూఉభయ సభలు తాజాగా ఆమోదం తెలపడం చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని... ప్రజాపాలన ద్వారా పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని కూడా చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలిపించుకునేందుకు అందరూ సమయత్తం కావాలని సూచించారు. మరో ఐదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ధన్వాడలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



నారాయణపేట,మార్చి 19,( నగరనిజం):కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికే దక్కిందని ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి అన్నారు. నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో ఎస్సీ రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలపడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధన్వాడ మండల కేంద్రంలోని పలు వార్డుల్లో మోటార్ సైకిల్ ర్యాలీ భారీ ఎత్తున నిర్వహించారు. అనంతరం చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తాలో ఎస్సీ రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం ప్రకటించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ధన్వాడ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంపై ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని ఆయన వివరించారు. పనులను కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మయ్య గౌడ్, గాజుల శివకుమార్, సుధాకర్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, సత్య రెడ్డి, రామచంద్రయ్య, నరేందర్, జలీల్ పాషా, వెంకట్ రాములు, పీ. లక్ష్మయ్య,వెంకట్ రాములు, ఆనంద్ గౌడ్,గోపి గౌడ్, రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ పోర్టల్ ద్వారా 47 మొబైల్ ఫోన్లు రికవారి చేసి బాధితులకు అందజేత

- నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్
- మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించండి.
- మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలి.



నారాయణపేట,మార్చి 19( నగరనిజం):మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ సీఈఐఆర్ వెబ్ పోర్టల్ లో కానీ ఫిర్యాదు చేయాలని నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నందు గత రెండు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 47 మంది బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి తిరిగి జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నూతన టెక్నాలజీ ఆధారంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 47 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగింది వాటి విలువ సుమారు 07 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. మొబైల్ ఫోన్లను బాధితులకు ఈరోజు అప్పగించడం జరిగింది. మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని ఎస్పీ పోలీసు అధికారులకు తెలిపారు. ప్రజలు ఎవరు పాత మొబైల్ ఫోన్ల ను కొనరాదు అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉంటూ వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. మొత్తం 47 ఫోన్ లను నూతన టెక్నాలజీ సాయంతో ఐటి కోర్ పోలీసులు ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగింది అందుకు ఐటి కోర్ కానిస్టేబుల్ రమేష్ ను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్ లింగయ్య, సిఐ లు శివ శంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, సైదులు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, మొబైల్ తీసుకున్న వారు, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణకై కళాజాత ప్రదర్శన



నారాయణపేట,మార్చి 19,( నగర నిజం): నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు బుధవారం ఉదయం నారాయణపేట దామరగిద్ద మండలంలోని తిరుమలాపూర్ ముస్తాపెట్ గ్రామాల్లో వడదెబ్బ నివారణకై మరియు అక్షరాస్యతపై ప్రజలకు కళారూపాల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.కళాకారులు పల్లె జానపదాలు ద్వారా వడదెబ్బ వల్ల మెదడుకు వాపు వస్తుందని కిడ్నీలు ఊపిరితిత్తులు కాలేయం వాడిపోతుందని తద్వారా గుండెకు రక్తం సరఫరా కాక మూర్చ వచ్చి పడిపోతారని తద్వారా అవయవాలు ఆడక నిరసించిపోతారని అందుకోసం ప్రతి ఒక్కరూ నిమ్మరసం మజ్జిగ పండ్ల రసాలు కొబ్బరి నీళ్లు మరియు గంట గంటకు మంచినీళ్లు దాహమేకపోయిన తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కోఆర్డినేటర్ తిరుపతి నాయక్ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రవిశంకర్ కిరణ్, ఎర్ర నరసింహ,ఎర్ర బాలయ్య, చల్లా లక్ష్మి,అరుణ, రాధా జ్యోతి, సుగుణ,జమీర్,హజార్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయురాలు బి,దీప



నారాయణపేట,మార్చి 19, ( నగరనిజం):ఆల్ ఇండియా సివిల్ సర్వీసులో జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు మాగనూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు బి దీప ఎంపికైనట్లు డి ఎస్ ఓ వెంకటేష్ శెట్టి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత జనవరి 23 24 తేదీలలో సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్లో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ మహిళా రాష్ట్ర స్థాయి కోకో పోటీలలో పాల్గొని క్రీడా ప్రతిభను క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపిక అయ్యారని తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ఈనెల 21 నుండి 24 వరకు న్యూఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొనున్నారు. ఈమె మక్తల్ మండల కేంద్రంలోని (జిపి) ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన మాగనూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు బి దీపను నారాయణపేట జిల్లా క్రీడల అధికారి డిఎస్ఓ వెంకటేష్ శెట్టి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాగనూరు,మక్తల్ మండలం ఎంఈఓలు ఉపాధ్యాయులు బృందం అభినందించారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు

- కురుమిద్ద మాజీ ఉప సర్పంచ్ జోసెఫ్
- కుర్మిద్ద గ్రామంలో చలివేంద్రం ప్రారంభం




ఇబ్రహీంపట్నం, మార్చి 19 ( నగరనిజం) : ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కురుమిద్ద మాజీ ఉప సర్పంచ్ జోసెఫ్ అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవి కాలంలో దాహంతో ఉన్నవారికి దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలంతా చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలంతా దప్పిక తీర్చుకోవడానికి చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వచ్ఛమైన తాగునీటిని ప్రయాణికులకు, ప్రజలకు, బాటసారులకు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా పెరిగిందని ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. వేసవిలో 24 గంటల పాటు త్రాగునీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. అనంతరం సొంత ఖర్చులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన జోసెఫ్ ను పలువురు గ్రామస్థులు అభినందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్, మాజీ వార్డు సభ్యులు పంది సుజాత అంజి, గ్రామ యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్
- స్వరాజ్యం ఆశయాలను ముందుకు తీసుకెల్లాలి
- ఇబ్రహీంపట్నంలో మల్లు స్వరాజ్యం 3 వ వర్ధంతి




ఇబ్రహీంపట్నం, మార్చి 19 ( నగరనిజం ) : మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో మతోన్మాధంపై పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ అన్నారు. మల్లు స్వరాజ్యం ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని పాషా,నరహరి స్మారక కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలుగా నేటి యువతరానికి ఆదర్శ ప్రాయురాలు అన్నారు. చిన్న వయసులోనే ఎర్రజెండాను బట్టి గేరిల్ల శిక్షణ తీసుకొని సాయుధ పోరాటంలో రజాకార్ల గడగడలాడించిన ధీర వనిత అని గుర్తు చేశారు. భూమి కోసం బుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటంలో ముందు భాగాన నిలిచి ఎన్నో గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు నిర్మించిన తల్లి స్వరాజ్యం అని అన్నారు. శత్రువుల కళ్ళుగప్పి ఉద్యమాన్ని ముందుకు నడిపిన వ్యూహకర్త సొంతంగా పాటలల్లి మహిళలను ఉద్యమాల వైపు మళ్లించిన చైతన్య దీప్తి అని, మహిళా సంఘం నేతగా ప్రజాప్రతినిధిగా నిత్యం ప్రజలతో మమేకమై ఉద్యమాలకు జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి మల్లు స్వరాజ్యం అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ పోరాటాలలో నిరంతరం ప్రజల పక్షాన ఆదర్శంగా నిలిచారు అని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేటి యువతీ యువకులకు ఉద్యమాలకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మల్లు స్వరాజ్యం ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. సాయుధ పోరాటం ఫలితంగా తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచితే నేడు ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు దార దత్తం చేస్తుందన్నారు. మల్లు స్వరాజ్యం పోరాటస్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, జగన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, మండల నాయకులు వెంకటేష్, మూసిలయ్య, పురుషోత్తం, ఆనంద్, జంగయ్య, యాదగిరి, దశరథ, రవి, శ్రీకాంత్, మహంకాళి, స్వామి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- ఎంఎన్ఆర్ యువసేన నాయకులు గోవర్ధన్ రెడ్డి
- పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



ఇబ్రహీంపట్నం, మార్చి 19 ( నగరనిజం ) : విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంఎన్ఆర్ యువసేన నాయకులు గోవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మంచాల మండల పరిధిలోని రంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు తన జన్మదిన సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి కన్న తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. చదువుతోనే ఏదైనా సాధించగలమని నమ్మకాన్ని కలిగి ఉండాలన్నారు. ఇష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. పరీక్ష వేళ భయాన్ని వీడాలని కోరారు. ప్రశాంతవరమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. చదువుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. విద్యార్థుల ఉన్నత చదువులకు ఎల్లప్పుడూ సహాయ,సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ బహుకరణ

- చేగుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లను పంపిణీ చేసిన మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్,






షాద్నగర్ ప్రతినిధి మార్చి 19 నగర నిజం విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ముందుకు వెళ్లాలంటే పదవ తరగతి పరీక్షలు అత్యంత కీలకము. మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్. నందిగామ మండల పరిధిలోని చేగుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకమ్మగూడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్ హాజరై ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బి సతీష్ గౌడ్, చిర్ర నరసింహ,మొగిలిగా జగన్ గౌడ్, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, గుండాల కృష్ణ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్రలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జీయంఆర్ చిత్రపటానికి పాలభిషేకం

- బీసీలకు 29% నుండి 42%కు రిజర్వేషన్లు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం
- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ చేస్తూ విప్లవత్మక నిర్ణయం
- రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతకు వరం లాంటిది



మార్చు 19,(నగరనిజం ప్రతినిధి)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు వంటి విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకువచ్చి,వాటిని అసెంబ్లీలో ఆమోదింప చేయడం జరిగింది.అదే విధంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ యువకుల స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు వారి జీవితాల్లో మార్పులు తీసుకువచ్చేందుకు రాజీవ్ యువ వికాసం పథకం తీసుకువచ్చిన సందర్భంగా ప్రజాప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డికి,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తూ పాలాభిషేకం చేయడం జరిగింది.అనంతరంబాణాసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించిన దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి,దేవరకద్ర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ పారుక్ అలీ,రాంపండు,జవహర్, కోన రాజశేఖర్,బాలస్వామి,శ్రీనివాస్ సాగర్,వెంకటేష్,చంద్రమౌళి చిన్నయ్య,బీరప్ప,రామస్వామి, గద్దెగూడెం పూర్ణిత,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాము,వెంకటేష్,రాజు, చిన్నప్ప,ప్రదీప్ మరియు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సాయిబాబా మందిరం 25వ వార్షికోత్సవము సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం



ఖమ్మం : మార్చి 19, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం సారధినగర్ శ్రీ సాయి జ్ఞాన మందిరం 25వ వార్షికోత్సవము సందర్భముగా బాబా వారికీ ప్రత్యేక పూజాలు కాకడ హారతి పంచామృతాభిషేకము అనంతరం అలంకరణ సాయి ఏకనామ సంకీర్తన సహస్ర నామార్చన మధ్యాహ్న హారతి అనంతరం 48వ డివిజన్ పట్టణ కార్యవర్గ సభ్యులు అల్లె సాయి కిరణ్ – రూపాదేవి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ పూనకొల్లు నిరజ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదు రమేష్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు . సుమారుగా 2000 నుండి 3000 మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు ఈ సందర్భంగా వచ్చిన అతిథులను శాలువాల తో సత్కరించారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొజడ్ల సత్యనారాయణ కార్పొరేటర్ కన్నెం లక్ష్మీ ప్రసన్న మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య మాజీ వైస్ చైర్మన్ కంకిపాడు శ్రీనివాస్ బాణా లక్ష్మణ్ మేచినేని రామకృష్ణ శ్రీనివాస్ నాయక్ జహీర్ శివ సారంగపాణి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాత బడ్జెట్

- శాసనసభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం : మార్చి 19, నగర నిజం బ్యూరో ):శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై భూక్యా సురేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునర్జీవనానికి పునాది వేసిందని ఆనందించారు..రాష్ట్రాన్ని పునర్నించుకోవడంపై దృష్టి పెట్టారని అందుకే డాంబికాలకు పోకుండా వాస్తవిక దృక్పథంతో బడ్జెట్ ను రూపొందించారని పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ శాఖ కు 24,438 కోట్ల రూపాయలు విద్యుత్ శాఖ కు 21,221 కోట్లు, మరియు ఆరు గ్యారంటీల అమలుకు పద్దులో అధిక మొత్తం కేటాయించారన్నారు.అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రూపదిద్దుతుందని తెలిపారు అందుకే విద్య వైద్యం వ్యవసాయ సాగునీటి రంగాల అభ్యున్నతి సంక్షేమ అభివృద్ధిని సహకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు ముందుకు వేస్తుందని వివరించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి పురస్కరించుకొని విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం



ఖమ్మం : మార్చి 19, ( నగర నిజం బ్యూరో):ఖమ్మం నగర స్థానిక ప్రకాష్ నగర్ నందు ప్రొఫెసర్ కే. జయశంకర్ పార్క్ ముందు భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , అత్యున్నతమైన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది . ఎన్నో ఏళ్లగా అగ్రవర్ణాల చేతిలో అనగా బడిన బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం పొందినప్పుడు మాత్రమే స్వాతంత్రం వచ్చిన వేల అని ఆనాడు బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఆసియా సాధన సాధిస్తాం అని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొల్లి విద్యాసాగర్ అన్నారు . ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ ప్రజలు అందరూ కూడా ఉన్నతమైన చదువులు చదువుతూ అన్ని ఉద్యోగ ఉపాధి రాజకీయాలలో కూడా రాణించాలని కోరారు . ఏప్రిల్ 14 నాటికి విగ్రహ పనులు అన్ని పూర్తి చేసి ఇక్కడే 134వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలియజేశారు . భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెల్దరిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు కార్పొరేటర్లు కొప్పెర సరిత ఉపేందర్ గజ్జల లక్ష్మీ వెంకన్న దొడ్డ నగేష్ ధనాల శ్రీకాంత్ ధోనావత్ సరస్వతి ధనాల కొండయ్య సిపిఎం పార్టీ ఖమ్మం నగర కార్యదర్శి యర్రా శ్రీను సీఐటీయూ ఖమ్మం నగర నాయకులు భూక్య శ్రీను నాయిని నరసింహారావు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మాతంగి అనిల్ కుమార్ అద్దంకి శివప్రసాద్ మానుకొండ ఉపేందర్ పల్లెల శ్రీనివాస్ నారపోగు వెంకటేష్ కొల్లి ఉమా మహేష్ ధర్మవరపు వెంకన్న కంచ పోగు అశోక్ కొల్లి వెంకన్న గుండెపోగు చిరంజీవి మానుకొండ విజయ్ , ఏపూరి కృష్ణ మానుకొండ గణేష్ గజ్జి రమణ ఈదుల కిరణ్ కుమార్ గొల్లమందల శ్రీకాంత్ సోషల్ మీడియా ఇన్చార్జి నారా పొంగు అశోక్ తదితరుల తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు యార్ర అప్పారావు పత్తిపాక రమేష్ కోప్పెర నరసింహారావు కోడి లింగయ్య పణీ కృష్ణ బాస సైదులు బిజెపి త్రీ టౌన్ నాయకులు తురక వాసు జేసీబీ శ్రీను చింతల వెంకన్న ప్రొఫెసర్ జయశంకర్ పార్క్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పులకల వెంకన్న వాకర్స్ క్లబ్ గౌరవ సలహాదారులు మీసాల విష్ణుమూర్తి వాకర్స్ క్లబ్ ఆర్గనైజర్ సెక్రెటరీ కొల్లి విద్యాసాగర్ వల్లూరి వెంకట్ ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్.కె బడే మియా ఎస్.కె మదర్ సాహెబ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# వెంకటాయపల్లి లో చలివేంద్రం ప్రారంభం

రిబ్బన్ కట్ చేసి చలివేంద్రం ప్రారంభించిన సామాజికవేత్త రామాంజనేయులు



మార్చు 19,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో గత కొంతకాలంగా ఎస్ఆర్ఎస్ యువసేన ఆధ్వర్యంలో సక్కెరి రామాంజనేయులు అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారు.ఈ సందర్భంగా బుధవారం రోజు చలివేంద్రంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి కోసం గ్రామ ప్రజలు ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

# 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 19 నగర నిజం: వికారాబాద్ జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్లుగా నమోదు, మార్పులు చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్ల నియామకం, ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థుల ఖర్చుల సమర్పన తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువతలో ఓటు ప్రాముఖ్యతను కలిగి ఉండేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరుగా నమోదు చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. మీసేవ, ఆన్ లైన్ , హెల్ప్ లైన్, మొబైల్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఫారం 7 ద్వారా మార్పులు చేర్పులు చేసుకోవచ్చని అదేవిధంగా ఫారం 8 ద్వారా ఓటరు బదిలీ, పోలింగ్ కేంద్రం బదిలీ, కుటుంబ సభ్యులు ఒకే పోలింగ్ కేంద్రానికి మార్చుకోవడం, ఓటరు ఐడీలో మార్పులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. బూతు స్థాయి ఏజెంట్ల నియామకం వారం రోజుల్లోగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ సూచించారు. జాబితాలను పోలింగ్ కేంద్రం వారిగా బిఎల్ఏ ల మొబైల్ నంబర్ తో సహా తహసిల్దార్లకు లేదా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి జిల్లా పార్టీల అధ్యక్షుల సంతకాలతో సమర్పించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, డిప్యూటీ తహసిల్దార్ ఉష్యా నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

• మరికల్ లో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ



నారాయణపేట, మార్చి 19( నగర నిజం ): కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు వార్డులలో ర్యాలీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిమిత రెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిలగొంది వీరన్న,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య, వై. వెంకట్రామారెడ్డి,సూర్య ప్రకాష్, మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, ఆనంద్ కుమార్, నాయకులు ట్రైసన్ రాఘవేంద్ర, ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, బంగారు శీను దామోదర్ రెడ్డి, జయసింహారెడ్డి రవి గౌడ్, ప్రవీణ్ కుమార్, అంజిరెడ్డి పి వెంకటేష్, గోవర్ధన్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ ఎంపీడీవో కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం




నారాయణపేట,మార్చి 19, ( నగర నిజం):నారాయణపేట జిల్లా కలెక్టర్, ఆదేశముల మేరకు ఈరోజు మండల పరిషత్ కార్యాలయము, మరికల్ యందు కార్యాలయానికి వచ్చే మండలంలోని ప్రజలందరికి ఈ వేసవికాలం తాగునీటి సమస్య రాకుండా, ప్రజల యొక్క దాహార్తినీ తీర్చడానికి చలివేంద్రము ఏర్పాటు చేయడం జరిగినది. కాబట్టి, మండలంలోని సమస్త గ్రామల ప్రజలు ఇట్టి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు సమ న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

• రాచకొండ భార్గవ్




చౌటుప్పల్ /నగర నిజం అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చౌటుప్పల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్ల బిల్లులు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లో జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అసెంబ్లీలో బిల్లు ఆమోదం చేయడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఎన్నికల హామీలో భాగంగా మూడు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఆమోదించి మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. గత ప్రభుత్వం తుంగలో తొక్కిన కార్పొరేషన్ యువతకు స్వయం ఉపాధి కల్పించడమే ఒక దృఢ సంకల్పంతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అభినందనలు తెలియజేయడం జరిగింది. చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ దేశంలోనే ఇక్కడ చేయలేని విధంగా బిసీలకు రిజర్వేషన్ కల్పించాలని అదేవిధంగా ఎస్సీలకు ఎన్నో సంవత్సరాల నుంచి చేస్తున్న పోరాటానికి ఈరోజు కేవలం కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని అదేవిధంగా రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ఈరోజు యువతకు న్యాయం చేయాలని ఒక దృఢ సంకల్పంతో యువతకు రాష్ట్రంలో 6000 కోట్లు నిధులు విడదల చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తూ ప్రజలకు న్యాయం జరగాలంటే ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వలికి దిలీప్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు దొడ్డి శివశంకర్, చింతల రాజు ,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నెల్ల గణేష్,గట్టు సాయి సుందర్ యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి పబ్బతి వెంకటేశం, చింతల శివప్రసాద్ ,ఆవుల రాజు ,సామకూర మధు మున్సిపాలిటీ నాయకులు కేతరాజు శ్రీకాంత్,రాచకొండ ప్రవీణ్, సమీర్, ఐతరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మరికల్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు

• పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి



నారాయణపేట,మార్చి 19, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో బుధవారం జామా మజీద్ లో రంజాన్ పండుగను పురస్కరించుకొని ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరన్న, వై వెంకట్రామారెడ్డి జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి సీమ గోపాల్, మరికల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, నాయకులు రామకృష్ణారెడ్డి, ట్రైసన్ రాఘవేంద్ర, గోవర్ధన్, చెన్నయ్య, పి రామకృష్ణ, రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే వర్గీకరణ చట్టం




చౌటుప్పల్ మార్చ్ 19 (నగర నిజం) : మంద కృష్ణ మాదిగ 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం ద్వారానే ఎస్ సీ వర్గీకరణ చట్టం రావడం జరిగింది అని నినదిస్తు చౌటుప్పల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల ఉద్యమ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలైందని మందకృష్ణ మాదిగ జాతిలో పుట్టడం మాదిగ జాతి చేసుకున్న అదృష్టమని ఆయన అన్నారు. మాదిగ జాతికి అభినవ అంబేద్కర్ గా మందకృష్ణ మాదిగను అభివర్ణిస్తున్నామని ఆయన అన్నారు. ఒక్కడుగా ఉద్యమాన్ని మొదలుపెట్టి 30 ఏళ్లుగా దేశం మొత్తం తిరిగి జాతిని చైతన్యం చేస్తూ, అన్ని పార్టీల మద్దతును కూడగట్టి దేశ ప్రధానినే ఒప్పించిన చరిత్ర ఎం అర్ పి ఎస్ కు దానికి నాయకత్వం వహించిన మంద కృష్ణ మాదిగ కుందని ఆయన అన్నారు. మాదిగ జాతి కలను సాకారం చేసిన మంద కృష్ణ ప్రతి మాదిగల గుండెల్లో ఉంటాడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యకులు బొడ్డు శ్రవణ్ కుమార్, సీనియర్ నాయకులు బోయ దేవేందర్, మాజీ సర్పంచ్ లు ఉదరి నరసింహ, అల్మాసిపేట కిష్టయ్య, గుడ్డేటి యాదయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఊదరి వెంకటేష్ మహజన్, పస్తం గంగ రాములు, చింతల సాయిలు, దొనకొండ కృష్ణ, ఊదరి నరసింహ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతం, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, కార్యదర్శి బొడ్డు గణేష్, మున్సిపాలిటీ పట్టణ నాయకులు బోదుల లింగస్వామి, ఊదరి శ్రీనివాస్, బోయ సంపత్, తూర్పుంటి వంశీ, బోయ అరవింద్, బోదుల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# కుంట హైస్కూల్లో విద్యార్థులకు ఉచిత అద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 19 నగర నిజం షాద్నగర్ కుంట ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులకు షాద్నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ గారి చేతుల మీదుగా తెలంగాణ ప్రభుత్వం నుంచి వచ్చిన అద్దాలను అందజేశారు. షాద్నగర్ డివిజన్లో గత నెలలో ఆర్ బి ఎస్ కే టీముల ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కంటిచూపు లోపం ఉన్న వాళ్లను గుర్తించి, వారికి ఆప్తాల్మిక్ డాక్టర్ల ద్వారా పరీక్షలు నిర్వహించి, ఒక్కో విద్యార్థి యొక్క రీడింగ్స్ను గుర్తించి, తెలంగాణ ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరిగింది అని షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి తెలియజేశారు. తదుపరి షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు పరీక్షలు ఉన్నందువలన , విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో, కంటి చూపు లోపం ఉన్న విద్యార్థులకు అందరికీ, తెలంగాణ ప్రభుత్వము విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉద్దేశంతో మంచి అద్దాలను పంపిణీ చేస్తుందని, షాద్నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య మరియు వైద్యం కోసం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని షాద్నగర్ శాసనసభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం మెన్ హెచ్ ఓ డాక్టర్ వి విజయలక్ష్మి , ఆర్ బి ఎస్ కే వైద్యులు రాగిణి మరియు విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ జై శ్రీనివాసులు, ఎం పి హెచ్ ఈ ఓ లు శ్రావణ్ కుమార్, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, ఆర్ బి ఎస్ కే టీ మెంబర్లు లోకనాథ్, అన్నపూర్ణ, జ్యోతి, సునీత, మరియు కుంట ఐస్ క్రీం హెడ్మాస్టర్ భాగ్యమ్మ, ఉపాధ్యాయులు చెన్నారెడ్డి, శ్రీనివాసులు , వెంకటయ్య, మరియు మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ , తిరుపతిరెడ్డి, చెన్నయ్య, విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, మరియు స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరికల్ లో వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలి

• యువకమండలి ఆధ్వర్యంలో పేట ఎమ్మెల్యేకు వినతి



నారాయణపేట,మార్చి19 (నగరనిజం ):మరికల్ యువక మండలి ఆధ్వరంలో వీధి లైట్ల సమస్యపై పేట ఎమ్మెల్యే కు మరికల్ యువకమండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు.ఎన్‌హెచ్ 167 రహదారిపై వీధి లైట్లు పనిచేయకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి ఒక వినతిపత్రం అందజేయడం జరిగింది.ప్రధాన అంశాలు ఎమ్మెల్యేకువీధిలైట్ల సమస్య: ఎన్‌హెచ్ 167 రహదారిపై వీధిలైట్లు పని చేయకపోవడం వల్ల రాత్రి సమయంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చీకటిగా ఉండటంతో రహదారిపై ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రోడ్డు భద్రత కోసం వీధిలైట్లు వెలిగేలా పనిచేయేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి స్పందించి "వెంటనే వీధిలైట్ల సమస్యను పరిష్కరించి చర్యలు తీసుకుంటాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువక మండలి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలైనందున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మెదక్ పట్టణ జనరల్ సెక్రెటరీ గిద్దకింది ప్రవీణ్ కుమార్



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి)మార్చి 19. మెదక్ జిల్లా కేంద్రంలో బుధవారం రోజున నిన్న జరిగినటువంటి అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి దానికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగింది . వర్గీకరణ పోరాట ఫలితం వెనక ఎన్నో కష్టనష్టాలు ఎన్నో అవమానాలు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 30 ఏళ్ల గా శ్రమపడుతూ ఎన్నో కేసులను సైతం భరిస్తూ ఎంతోమంది ప్రాణ త్యాగాలను లెక్కచేయకుండా చేసిన పోరాట ఫలితమే ఈనాడు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలయ్యేందుకు కృషి చేసింది గత ప్రభుత్వంలో జైలుకు సైతం పంపిన భయం పట్టు వదలకుండా కృషి చేసిన ఘనత ఒక్క మందకృష్ణ అన్నగారికి దక్కింది గత ముఖ్యమంత్రి కెసిఆర్ గారు నిండు అసెంబ్లీలో మందకృష్ణ వల్ల ఏబిసిడి వర్గీకరణ కాదు అని వేంగంగా మాట్లాడిన తీరు నేటికి కూడా మరువ లేకుండా ఉంది కానీ అదే అసెంబ్లీలో ఇప్పుడు ఆయనే కనపడకుండా పోవడం చోద్యం ప్రజలు ఆ విధంగా ఆయనకు బుద్ధి చెప్పారు కానీ సుప్రీంకోర్టు తీర్పు వర్గీకరణ అంశం రాష్ట్రాలకు అప్పజెప్పున్నామంటూ రాష్ట్రాలకు అధికారం ఇవ్వగానే నిండు అసెంబ్లీలో నేటి ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు స్పందిస్తూ తెలంగాణలో మొట్టమొదటిసారిగా మేమే వర్గీకరణ చేసి తీరుతామని హామీ ఇవ్వడం జరిగింది రెండు నెలల్లో రిటైర్డ్ ఆఫీసర్ షమీం అత్తర్ గారిచే కమిటీ వేసి కమిటీ చేత వర్గీకరణ అంశం అధ్యయనం చేపట్టారు దానికి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు మరి చెప్పిన విధంగానే నేడు ఏబిసిడి వర్గీకరణ అమలు చేసి చరిత్రలో నిలిచిపోయేలా నిర్ణయం తీసుకున్న మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ అన్న గారికి దక్కింది ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం గా మాదిగల పక్షాన ఉన్నానని దీనికి నిదర్శనం మరి వర్గీకరణ వర్గీకరణ ఉద్యమంలో భాగంగా చనిపోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మరియు రాజీవ్ యువవికాసం వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని నిన్న అసెంబ్లీలో చెప్పడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల పార్టీ అని దీనికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో చారిత్మాక నిర్ణయాలు తీసుకుంటూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు ప్రజల మననలు పొందుతున్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ పట్టణ జనరల్ సెక్రటరీ గిద్దకింది ప్రవీణ్ కుమార్ గారు 27వ వార్డు ఇంచార్జ్ అయితారం ప్రభాకర్ గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అస్త్రాగళ్ల బాలరాజు సిద్ధి రాములు అక్కముల కుమార్ రవి వర్మ తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సునీతా విలియమ్స్ యువతకు ఒక ప్రేరణ

• బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్రా అధ్యక్షురాలు ఏ. లత



**హైదరాబాద్ మార్చి 19 (నగరనిజం న్యూస్ )మహిళలు ఎందులో తీసి పోరణడానికి నిదర్శనం మహిళా వ్యోమగామి సునీతా విలియమ్స్ అని బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్రా అధ్యక్షురాలు ఏ. లత అన్నారు.ఆకాశమే హద్దు" అని చెప్పడం సహజమే, కానీ దాన్ని నిజం చేసుకున్నవాళ్లు కొందరే! అలాంటి గొప్ప వ్యక్తుల్లో భారత సంతతి మహిళా వ్యోమగామి సునీతా విలియమ్స్ ఒకరు కావడం యావత్ భారత దేశానికి గర్వకా రణమన్నారు. ఆమె జీవిత ప్రయాణం యువతకు కేవలం ఒక గాథ కాదు, అదొక ప్రేరణఅని . ఆమె మనోధైర్యం, క్రమశిక్షణ, పట్టుదల ప్రపంచవ్యాప్తంగా లక్షల మందికి స్ఫూర్తినిచ్చాయన్నారు. 195 రోజులు స్పేస్‌లో గడిపి, ఆ సమయంలో మహిళా వ్యోమగామిగా అత్యధిక కాలం అంతరిక్షంలో గడిపిన ఘనత సాధించారన్నారు. సుమారు 50 గంటల 40 నిమిషాలు స్పేస్‌వాక్ చేసిన ఘనత సునీతా సొంతం. ఇది మహిళల విభాగంలో రికార్డు. ఐఎస్ఎస్ లో రన్నింగ్ ట్రెడ్‌మిల్ పై మారథాన్ పరుగు పూర్తి చేసిన తొలి వ్యక్తి గా రికార్డు సృష్టించారన్నారు .కష్టపడితే సాధ్యం కాదని, హెలికాప్టర్ పైలట్‌గా ప్రారంభమైన ఆమె ప్రయాణం, నాసా వ్యోమగామిగా మారడం వరకు ఇది కృషి, పట్టుదల వల్లే సాధ్యమైందన్నారు. అమెరికా పౌరురాలిగా ఉన్నప్పటికీ, తాను భారతీయ మూలాల నుంచి వచ్చినదానినని గర్వంగా చెప్పడం ద్వారా ఆమె దేశభక్తిని వ్యక్తం చేశారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# దివ్యాంగులు కూడా చదువులో రాణించాలి:టి.శ్రీనివాస్




నిజామాబాద్ మార్చి 19 (నగరనిజం న్యూస్ ) దివ్యాంగులు కూడా చదువులో రాణించాలని దుబ్బా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుటి.శ్రీనివాస్ అన్నారు. మరియు' ' వారి సౌజన్యంతో "దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరంలో ఆయన ముఖ్య అతిధి గా పాల్గొని దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాల పంపిణీ చేశారు.దుబ్బా ప్రభుత్వ ఉన్నత పాఠశాలో 7 వ తరగతి విద్యార్థిని కుమారి నమ్రత కు శ్రవనోపకరణం తల్లి దండ్రుల సమక్షంలో వాటిని ప్రదానం చేశారు.వీటిని ఉపయోగించి చదువులో రాణించాలని అన్నారు. ఇందులో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు %=.దీ.ఎ%. రాజు ,సంతోష్ .వినీత్ కుమార్, టి. కేశవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో క్రీడల శాఖకు 465 కోట్లు కేటాయించడం హర్షణీయం

- తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి



హైదరాబాద్ మార్చి 19 (నగరనిజం న్యూస్ ) :తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో క్రీడల శాఖకు 465 కోట్లు కేటాయించడము గత బడ్జెట్ కన్నా 100 కోట్లు అధికం చేయడం పట్ల తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. క్రీడలకు 456 కోట్ల బడ్జెట్ కేటాయించడం పట్ల క్రీడాకారులు క్రీడా శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ,కెసిఆర్ పాలనలో పది సంవత్సరాలు నిర్లక్ష్యానికి గురైన క్రీడలకు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ,గత బడ్జెట్లో 365 కోట్లు కేటాయించి, ఈ బడ్జెట్ లో ఇంకో 100 కోట్లు పెంచడం చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు. యావత్ తెలంగాణ రాష్ట్ర క్రీడా కుటుంబ సభ్యులంతా ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అయనఅన్నారు. పెంచిన బడ్జెట్ తో గ్రామీణ క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, క్రీడా సదుపాయాలు, క్రీడాకారులకు ప్రోత్సాహం, క్రీడా కార్యక్రమాల రూపకల్పన క్రీడ మైదానాల నిర్వహణ, క్రీడ సామాగ్రి పంపిణీ, లాంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ వివిధ వినూత్న కార్యక్రమాలు రూపొందిస్తామని ఆయన అన్నారు.

## ఎల్బీ స్టేడియంలో సంబురాలు

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ కోచులు ఉద్యోగులు సిబ్బంది మరియు క్రీడాకారులచే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసి పెద్ద ఎత్తున టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ అసిస్టెంట్ డైరెక్టర్లు కె ఆర్ బి బట్టర్,అశోక్ కుమార్,కళ్యాణి, పి ఆర్ ఓ సురేష్ కాలేరు, ఎల్బీ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు మొదటి ఘట్టం చారిత్రాత్మకం

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి పగిడాల సుధాకర్ ముదిరాజ్



హైదరాబాద్ మార్చి 19 (నగరనిజం న్యూస్ )బీ విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో బిల్లు పెట్టి ఆమోదించడం బిసిల పోరాట విజయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి పగిడాల సుధాకర్ ముదిరాజ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టం చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి,,పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ , కలిసి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యావాదాలు తెలిపారు.ఈ విజయం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పోరాట ఫలితమని నిరంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ద్వారా ధర్నాలు నిరసనలు చేస్తూ పోరాడిన నాయకుని పోరాట ప్రతిఫలము అని అన్నారు

# గోవర్ధన్ రెడ్డి మాపై తప్పుడు ప్రచారం అధికారులు దూషించడంపై చర్యలు తీసుకోవాలి

- ఐదుగురు తాతలైనటువంటి వారసత్వం భూమి పంచుకున్నప్పటికీ గోవర్ధన్ రెడ్డి నాపై తప్పుడు ప్రచారం సరికాదు.
- గోవర్ధన్ రెడ్డి మాపై తప్పుడు ప్రచారం అధికారులను దూషించడంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి.
- వెనకాల ఉన్న పొలముకు స్థలము కావాలని నెపంతో మాపై తప్పుడు ఆరోపణలు..



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్ :మున్సిపల్ రావెల్లి శివారులో జాతీయ రహదారి పక్కన సంఘటన. వివరాల్లోకి వెళితే చేస్తూ నోటీసులు ఇవ్వడం సరైనది కాదు అని తూప్రాన్ మున్సిపల్ రావెల్లి 97 సర్వే నంబర్ భాదితులు వారి బాదను వ్యక్తం చేస్తున్నారు ఏదైనా ఉంటే సర్వే , చట్ట ద్వారా తేల్చుకుందమని భాదితులు పేర్కొన్నారు. మేము ఐదు హిస్సలు సామూహిక ఆస్తిని పంచోటుకం చేసుకున్నాము.. కానీ దీనిపై రాద్ధాంతం చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధర్మారెడ్డి మరియు వీరి తమ్ములు మీడియాతో తెలిపారు.


# పారదర్శక రెవిన్యూ పాలనే లక్ష్యంగా

- సంబంధిత తాసిల్దార్లు జవాబు దారితనంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో /నగర నిజం: , 19 మార్చి-2025బుధవారం. కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు అన్ని మండలాల తాసిల్దారులు, కలెక్టరేట్ సూపరిండెంట్లు ఇతర రెవెన్యూ సిబ్బందితో కలిసి పెండింగ్ ప్రజావాణి సమస్యలు, ధరణి సమస్యలు, ప్రభుత్వ భూములను పరిరక్షించుట, రికార్డ్ మేనేజ్మెంట్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్న ప్రజలకు పారదర్శక రెవెన్యూ పాలన అందించాలనే లక్ష్యంతో ముందుకు పోవాలని, ధరణి స్పెషల్ డ్రైవ్ చేపట్టి సమస్యలను పరిష్కరించాలని, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తు తీసుకుని కార్యాలయానికి వచ్చినప్పుడు సముజాయించి సమాధానం ఇస్తూ ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే భావన వారిలో కలిగే విధంగా చూడాలన్నారు. ప్రతి తాసిల్దార్ ఆఫీస్ లో రికార్డులు భద్రపరిచేలా చర్యలు చేపట్టాలన్నారు సమయపాలన తప్పనిసరి అని తాసిల్దార్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయాలను. ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ప్రజా సమస్యల లక్ష్యంగా జవాబుదారీతనంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏవో యూనస్ మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, అన్ని మండలాల తాసిల్దారులు, కలెక్టరేట్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఓ వెలుగు దీపం.. సునీతా విలియమ్స్!



- భారత సుదర్శన్,

సీనియర్ జర్నలిస్ట్



హైదరాబాద్ మార్చి 19 (నగరనిజం న్యూస్ )"ఆకాశమే హద్దు" అని చెప్పడం సహజమే, కానీ దాన్ని నిజం చేసుకున్నవాళ్లు కొందరే! అలాంటి గొప్ప వ్యక్తుల్లో భారత సంతతి మహిళా వ్యోమగామి సునీతా విలియమ్స్ ఒకరు. ఆమె జీవిత ప్రయాణం యువతకు కేవలం ఒక గాథ కాదు, అదొక ప్రేరణ. ఆమె మనోధైర్యం, క్రమశిక్షణ, పట్టుదల ప్రపంచవ్యాప్తంగా లక్షల మందికి స్ఫూర్తినిచ్చాయి.

**జీవిత ప్రస్థానం :**

సునీతా విలియమ్స్ 1965 సెప్టెంబర్ 19న అమెరికాలోని ఓహియో రాష్ట్రం, యూరిక్ నగరంలో జన్మించారు. ఆమె తండ్రి దీపక్ నందా లింబాయా భారతీయుడై గుజరాత్‌కు చెందినవారు. తల్లి బోన్నీ పండ్యా స్లోవేనియన్ మూలాలున్న అమెరికన్. చిన్నప్పటి నుంచే సునీతకు సైన్యం, అంతరిక్షం మీద మక్కువ ఎక్కువ.విద్యాభ్యాసంలో మానవతా శాస్త్రాలపై ఆసక్తి ఉన్నప్పటికీ, ఆమె చివరకు సైనిక విద్యను ఎంచుకుని అమెరికా నేవల్ అకాడమీ నుంచి 1987లో బాచిలర్ డిగ్రీ పూర్తి చేసుకున్నారు. ఆ తర్వాత అమెరికా నేవీలో అధికారి గా చేరి హెలికాప్టర్ పైలట్‌గా అనేక సేవలు అందించారు.

**నాసాలో ప్రవేశం ఓ అద్భుతమైన మలుపు :**

నేవీలో విధులు నిర్వహిస్తుండగానే, ఆమెకు వ్యోమగామి అవ్వాలన్న ఆసక్తి పెరిగింది. 1998లో నాసా ఆమెను వ్యోమగామిగా ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. ఈ శిక్షణలో ఆమె అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, 2006లో తొలి అంతరిక్ష యాత్రకు సిద్ధమయ్యారు.

**అంతరిక్షంలో సునీతా సంచలనాలు :**

2006లో ఎస్టీఎస్-116 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (%×ూా%)కు ప్రయాణించారు. 195 రోజులు స్పేస్‌లో గడిపి, ఆ సమయంలో మహిళా వ్యోమగామిగా అత్యధిక కాలం అంతరిక్షంలో గడిపిన ఘనత సాధించారు. 2012లో ఎక్స్ పెడిషన్ 32/33 మిషన్ ద్వారా మరోసారి ఐఎస్ఎస్ కు వెళ్లి కీలక ప్రయోగాలు నిర్వహించారు. సుమారు 50 గంటల 40 నిమిషాలు స్పేస్‌వాక్ చేసిన ఘనత సునీతా సొంతం. ఇది మహిళల విభాగంలో రికార్డు. ఐఎస్ఎస్ లో రన్నింగ్ ట్రెడ్‌మిల్ పై మారథాన్ పరుగు పూర్తి చేసిన తొలి వ్యక్తి గా రికార్డు సృష్టించారు.

**ఆమె జీవితం యువతకు నేర్పే పాఠాలు :**

కష్టపడితే సాధ్యం: హెలికాప్టర్ పైలట్‌గా ప్రారంభమైన ఆమె ప్రయాణం, నాసా వ్యోమగామిగా మారడం వరకు %-% ఇది కృషి, పట్టుదల వల్లే సాధ్యమైంది. నైపుణ్యాలను పెంపొందించుకోవాలి: ఏదైనా రంగంలో గొప్పదనాన్ని సాధించాలంటే నిరంతర అభ్యాసం, నూతన విషయాలపై ఆసక్తి ఉండాలి. సాహసాన్ని అలవరుచుకోవాలి: అంతరిక్ష యాత్ర చాలా ప్రమాదకరమైనది. కానీ సునీత తాను ఎన్నుకున్న మార్గంలో ధైర్యంగా ముందుకు సాగారు. దేశభక్తి, గర్వం: అమెరికా పౌరురాలిగా ఉన్నప్పటికీ, తాను భారతీయ మూలాల నుంచి వచ్చినదానినని గర్వంగా చెప్పడం ద్వారా ఆమె దేశభక్తిని వ్యక్తం చేశారు. శారీరక, మానసిక దృఢత్వం: అంతరిక్షంలో బరువులేమిటి అనే పరిస్థితుల్లో 195 రోజులు గడపడం, అనేక ప్రయోగాలు నిర్వహించడం సాధారణ విషయం కాదు. ఇది శారీరక, మానసిక ఉత్కర్షకు నిదర్శనం.

**భవిష్యత్‌కు ఆమె కలలు :**

ప్రస్తుతం సునీతా విలియమ్స్ నాసా ఎర్టెమిస్ (%చీూూా ాతీవఎఅం%) ప్రోగ్రామ్ లో భాగంగా భవిష్యత్ చంద్రయాత్రలకు ప్రిపేర్ అవుతున్నారు. అంతరిక్ష పరిశోధనలో మరిన్ని సవాళ్లను స్వీకరించేందుకు ఆమె సిద్ధంగా ఉన్నారు.సునీతా విలియమ్స్ వంటి వ్యక్తుల కథలు నేటి యువతకు ఉత్తేజాన్ని కలిగిస్తాయి. ఎవరైనా సరే, సంకల్పంతో, కృషితో ముందుకు సాగితే కలల్ని నిజం చేసుకోవచ్చు. "ఎప్పుడూ నేర్చుకోవడాన్ని ఆపవద్దు, ఎప్పుడూ కొత్త అవకాశాలను అంగీకరించడానికి సిద్ధంగా ఉండండి" అని ఆమె చెప్పిన మాటలు అందరికీ మార్గదర్శకం. కలల్ని గట్టిగా నమ్మండి! అవి నిజమయ్యేలా కష్టపడండి! ఎప్పటికీ నేర్చుకోవడం ఆపవద్దు! అంటూ యువతకు సునీతా విలియమ్స్ అందిస్తున్న సందేశం అక్షర సత్యం. సునీతా విలియమ్స్ లా యువత కూడా ఉన్నతమైన లక్ష్యాలను చేరుకునేలా తగిన ప్రణాళిక, చిత్తశుద్ధితో సాధన చేస్తే ప్రపంచ మానవాళికి ఉపయోగపడే ఎన్నో ఆవిష్కరణలు జరుగుతాయి

# కాగితాలు తెస్తే సరిపోతుందా..?

- ఏళ్లుగా జరగని పనులను ఏడాదిలో చేసి చూపించిన సత్తా మా ఎమ్మెల్యేదీ. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే భారాస నేతల అపనిందలు. మున్సిపల్ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరమని దేవేందర్,



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 19 నగర నిజం భారాస పది సంవత్సరాలు అధికారంలో ఉండి కొత్తూరు మున్సిపాలిటీలో చేయలేని అభివృద్ధి పనులను ఏడాది కాలంలోనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసి చూపించారని కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జండాగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. ఆచరణ సాధ్యం కానీ జీవోలు, ప్రొసీడింగ్స్ కాగితాలు తెస్తే సరిపోదని, క్షేత్రస్థాయిలో పరిస్థితులకు అనుకూలంగా ప్రజామోదం మేరకు పనులు చేసి చూపించాలని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిపై మంగళవారం భారాస నేతలు చేసిన ఆరోపణలపై బుధవారం కాంగ్రెస్ పార్టీ నేతలు విలేకరుల సమావేశంలో బదులిచ్చారు.చేతగాక ఎన్నికల సాకు..కాంగ్రెస్ పార్టీ కొత్తూరు పట్టణ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ కొత్తూరు టు కుమ్మరిగూడ రహదారి అభివృద్ధికి 2017లో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ శిలాఫలకాన్ని ప్రారంభించారు. అప్పటికి కొత్తూరు గ్రామపంచాయతీగానే ఉంది. ఏళ్ళు గడిచిన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదు. మునిసిపాలిటీ ఏర్పడిన తర్వాత 18 ఫీట్ల వెడల్పుతో రూ.1.76 లక్షలతో కుమ్మరిగూడ చౌరస్తా నుండి కొత్తూరు రైల్వే గేట్ వరకు రోడ్డు నిర్మించాల్సి ఉండగా సిఎంటిఎల్ పరిశ్రమ గేటు వరకు మాత్రమే సీసీ రోడ్డు వేశారు. ఎందుకు! పరిశ్రమ వద్దకు మాత్రమే సిసి రోడ్డు వేయాల్సి వచ్చింది.? ఎందుకు! అప్పుడే 80 ఫీట్ల వెడల్పుతో నిర్మించ లేదు. రహదారి విస్తరణ పై స్థానిక రైతులతో ఎప్పుడైనా చర్చించారా? భూములు కోల్పోయే రైతులకు పరిహారం ఎవరిస్తారు? అసలు ఇక్కడ 80 ఫీట్ల రహదారి అవసరం ఎవరికి ఉంది?. మీకు చేతకాక చేతులెత్తేస్తేనే ఆ పనికి రీప్రొసీడింగ్ తీసుకువచ్చి, రైతులకు ఇబ్బందులు లేకుండా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రహదారిని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. మీకు చేతకాక ఎన్నికలను సాకుగా చూపి పక్కకు తప్పుకున్నారు.మీ హయాంలో ప్రోటోకాల్ ఎక్కడ?ఆరవ వార్డు కౌన్సిలర్ హేమా దేవేందర్ ముదిరాజ్‌నాటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పలుమార్లు ఆరవ వార్డులో సందర్శించారు. నాడు మహిళా వార్డు కౌన్సిలర్ కు సమాచారం ఇవ్వాలనే ప్రోటోకాల్ గుర్తుకు రాలేదా? మహిళా ఎంపీటీసీలను ఎప్పుడైనా గౌరవించారా? అడిగిన వెంటనే కుమ్మరిగూడ ప్రభుత్వం పాఠశాల మరమ్మతులకు రూ.50,000 సొంత నిధులు అందించిన గొప్ప మనసున్న వ్యక్తి మా ఎమ్మెల్యే. మీలా సమస్యలపై ప్రస్తావిస్తే సాకులు, నీతి సూత్రాలు చెప్పే వ్యక్తి కాదు.ఈ కార్యక్రమంలో ఎమ్మె సత్తయ్య, నవీన్ చారి, జనార్ధన్ చారి, విజయపాల్ రెడ్డి, జేనిగే జగన్, అక్కివేని రాజు, రాజశేఖర్ రెడ్డి, లక్ష్మయ్య, అంజి నాయక్, జగన్ గౌడ్, చిలకమర్తి నరసింహ, తుప్పర బాలరాజు, విక్రమ్, శ్రీకాంత్, అంజి గౌడ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 1000 బస్తాలు అందజా 300 కి క్వింటాలు సాదీనం

- తెలంగాణ సివిల్ సప్లై టాస్కోఫోర్స్ టీం సభ్యులు , రెవెన్యూ సిబ్బంది.



మెదక్ బ్యూరో/ నగర నిజం : తెలంగాణ సివిల్ సప్లై టాస్కోఫోర్స్ టీం తనిఖీల్లో భాగంగా మంగళవారం వాహనం తనకిలో భాగంలో అనుమానం తో వెహికల్ నెంబర్ 36 9255 గల వాహన మాసన్ పల్లి రాజస్థానీ ధాబా ప్రాంతం తనికి చేయగా పీడీఎస్ బియం గుజరాత్ వెలుచుంటే తనకి చేయగా 1000 బస్తాలు అందజా 300 కి క్వింటాలు సాదీనం చేసుకొని పోలీసు స్టేషన్ కల్వేర్ కు వాహనం ఆపగించ నైనది అని ఇట్టి బియము తగు భద్రత నిమిత్తము ఎంఎల్స్ పాయింట్ నారాయణఖేడ్ కి ఇచ్చి రశీదు పోంది కలెక్టర్ ఆదేశాలు వచ్చు వరకు భద్రత నిమిత్తం ఉంచనైనది అని స్టార్ స్పోర్ట్స్ టీం సభ్యులు, కల్వేర్ రెవెన్యూ డిటిసిఎస్ అధికారులు విజయలక్ష్మి ,మహేష్ మరియు స్థానిక పోలీసులు తనిఖీలో పాల్గొన్నారు అని మీడియాతో తెలిపారు.

నగరనిజం

20 గురువారం,మార్చి,2025

# పర్యావరణ ప్రాంగణాలను సృష్టించాలి - స్లోవేనియా రిపబ్లిక్ రాయబారి మాటేజా ఒడేబ్ ఘోష్

**•శంషాబాద్ కవ్వగూడ వద్ద స్టోన్ క్రాఫ్ట్ ఉడ్స్ గ్రూప్ సంస్థ ఆధ్వర్యంలో ఏక్యూవై మోనిటరింగ్ స్టేషన్ కు శ్రీకారం**

**•స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ వ్యవస్థాపకులు కీర్తి చిలుకూరి ఆధ్వర్యంలో ఏక్యూఐ స్టేషన్ ఏర్పాటు**

**•పర్యావరణం పై సందేశమిస్తూ మొక్కలు నాటిన మాటేజా ఒడెబ్ గోష్, స్లోవేనియా రిపబ్లిక్ ఆర్థిక సలహాదారు పిరిహ్, జీహెచ్ఎంసీ బయోడైవర్సిటీ అదనపు కమీషనర్ సుభద్రా దేవి, కేంద్ర ప్రభుత్వ మాజీ అదనపు కార్యదర్శి అశోక్ పవాడియా, కీర్తి చిలుకూరి**




రాజేంద్రనగర్, మార్చి 19(నగరనిజం ప్రతినిధి):పాలకులతో పాటు, ప్రతి ఒక్కరూ గురుతర బాధ్యతగా పర్యావరణ ప్రాంగణాలను నిర్మించాలని స్లో వేనియా రిపబ్లిక్ రాయబారి మాతేజా ఒడెబ్ ఘోష్ పిలుపునిచ్చారు. స్థిరత్వంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్న విషయాన్ని మర్చిపోరాదని గుర్తు చేశారు. మరోవైపు పర్యావరణ పరిరక్షణ కోసం స్టోన్ క్రాఫ్ట్ ఉడ్ సంస్థ చేస్తున్న కృషిని ఘోష్ ఎంతగానో ప్రశంసించారు.గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్ర రాజధాని శివారు ప్రాంతాల్లో రియల్ వ్యాపారం ఊపందుకోవడం... నగరాలు కాంక్రీట్ జంగిల్ గా మారుతున్నాయి.ఈ తరుణంలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పెట్టుకొని ప్రముఖ స్టోన్ క్రాఫ్ట్ ఉడ్ గ్రూప్ సంస్థ పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించింది. ఈ మేరకు బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కవ్వగూడ వద్ద ఆ సంస్థ వ్యవస్థాపకురాలు, మేనేజింగ్ డైరెక్టర్ అయిన కీర్తి చిలుకూరి ఆధ్వర్యంలో ఏక్యూఐ మానిటరింగ్ స్టేషన్ ను నెలకొల్పారు. ఈ వేడుకల్లో స్లోవేనియా రిపబ్లిక్ రాయబారి మాటేజా ఒడబ్ ఘోష్, స్లోవేనియా రిపబ్లిక్ ఆర్థిక సలహాదారు టీ.పిరిహ్, హైదరాబాద్ జిహెచ్ఎంసి అర్బన్ బయోడైవర్సిటీ వింగ్ అదరపు కమిషనర్ వివిఎల్ సుభద్రాదేవి, కేంద్ర ప్రభుత్వ మాజీ అదనపు కార్యదర్శి అశోక్ పవాడియా తో సహా పలువురు నిపుణులు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడిన స్లోవేనియా రిపబ్లిక్ రాయబారి
మాటేజా ఒడబ్ ఘోష్.... రియల్ ఎస్టేట్ రంగం కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సూచించారు. గాలి నాణ్యతను పెంచుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రపంచవ్యాప్తంగా పాలకులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని మాటేజా ఒడబ్ ఘోష్ సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన ప్రధాన బాధ్యత రియల్ ఎస్టేట్ డెవలపర్లు, టౌన్ ప్లానర్లతో పాటు, ఆర్కిటెక్ ప్లానర్లపై ఉందన్న విషయాన్ని మర్చిపోరాదన్నారు. స్టోన్ క్రాఫ్ట్ ఉడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏ క్యూఐ మానిటరింగ్ సెంటర్ పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందని మాటేజా ఒడబ్ ఘోష్ అభిప్రాయపడ్డారు అభిప్రాయపడ్డారు.

**•పర్యావరణ ప్రాంగణాలను నిర్మించడమే స్టోన్ క్రాఫ్ట్ ఉడ్ సంస్థ లక్ష్యం -కీర్తి చిలుకూరి**

పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ పర్యావరణం ప్రాంగణాలను నిర్మించడమే స్టోన్ క్రాఫ్ట్ ఉడ్ సంస్థ లక్ష్యమని ఆ సంస్థ వ్యవస్థాపకురాలు, మేనేజింగ్ డైరెక్టర్ కీర్తి చిలుకూరి ప్రకటించారు. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి అంటే భౌతిక ప్రాంగణాలను సృష్టించడమని, అయితే స్టోన్ క్రాఫ్ట్ ఉడ్ సంస్థ లక్ష్యం మాత్రం పర్యావరణ సంరక్షణ అని ఆమె స్పష్టం చేశారు. స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ సంస్థ ఇటీవలి కాలంలో పీజీఏ గోల్ఫ్ సిటీ, ఉడ్స్ ఇంద్రే శ్యామ్ తో పాటు అసిస్టెంట్ లివింగ్ వాటి మూడు ప్రధాన ప్రాజెక్టులను నెలకొల్పడం జరిగిందని కీర్తి చిలుకూరి వెల్లడించారు. ఈ మూడు ప్రధాన ప్రాజెక్టులను నెలకొల్పడం ద్వారా లక్ష్యానికి చేరువ కావడం జరిగిందని ఆమె గర్వంగా ప్రకటించారు. బయోఫిలిక్ డిజైన్ తోపాటు జీవన పరిష్కారాలతో రియల్ ఎస్టేట్ రంగాన్ని పునర్నిర్వచించడం తమ సంస్థ నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. ఏక్యూఐ మానిటరింగ్ స్టేషన్ ద్వారా పర్యావరణ పరిరక్షణకు కీలకమైన గాలి నాణ్యత డేటాను పెంచడం తమ ఉద్దేశ్యమని కీర్తి చిలుకూరి స్పష్టం చేశారు. పర్యావరణ అనుకూల పద్ధతులతో వినూత్న జీవన ప్రదేశాలను కలపాలన్నదే స్టోన్ క్రాఫ్ట్ ఉడ్ సంస్థ లక్ష్యమని ఆమె తేల్చి చెప్పారు.

# వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**•ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**•తాండూర్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్, సుభాష్**




నగరనిజం తాండూర్ ప్రతినిధి మార్చి 19 ::::వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని తాండూర్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్, సుభాష్ తదితరులు అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని కోర్టు ముందు లీడర్ పెంటయ్య సేవా మండలి చలి వేంద్రాన్ని వడ్డే శ్రీనివాస్, సుభాష్,తదితరులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన లీడర్ పెంటయ్య సేవా మండలిని అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెటస్ నాయకులు నర్సిములు, రామలింగం, ఖచ్చి ఓవైసీ, జిలాని, నారా శ్రీకాంత్, గొల్ల అనంతయ్య, బాలకృష్ణ,సేవా మండలి తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన మంగమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..

**•కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన తాండూర్ మండల బీఆర్ఎస్ పార్టీ బీసి సెల్ అధ్యక్షులు ఆర్సీ గౌడ్**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చి 19 ::::మల్కాపూర్ గ్రామానికి చెందిన బండ్లర్ మంగమ్మ అకాలంగా మృతి చెందారు.ఈ విషయాన్ని తెలుసుకున్న తాండూర్ మండల బీఆర్ఎస్ పార్టీ బీసి సెల్ అధ్యక్షులు ఆర్సీ గౌడ్ .. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిదంగా మంగమ్మ అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా రూ. 5 వేలు అందించారు.ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ పెద్దలు పటేల్ మహేందర్ రెడ్డి, జెట్టూర్ అంజిలప్ప, కాశప్ప, యువ నాయకులు, ఆర్సీ గౌడ్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట్ , మక్తల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్



నగరనిజం తాండూర్ ప్రతినిధి మార్చి 19 :::: నారాయణపేట్ , మక్తల్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాల ఇన్చార్జ్ గా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పెద్దేముల్ మాజీ జడ్పిటిసి ధారాసింగ్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ పేట్, మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ కు పిసిసి అధ్యక్షులు పార్టీ బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా తాండూర్ ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో 2025-26 తెలంగాణ ప్రజా బడ్జెట్



**•ప్రజా సంక్షేమానికే రేవంత్ సర్కార్ అధిక ప్రాధాన్యత**

**•యాలాల మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయ్యా గాళ్ళ భీమయ్య..**

నగరనిజం తాండూర్ ప్రతినిధి మార్చి 19 :::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా సంక్షేమానికే రేవంత్ సర్కార్ అధిక ప్రాధాన్యత ఇచ్చిందని వికారాబాద్ జిల్లా యాలాల మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయ్యా గాళ్ళ భీమయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మూడు లక్షల 4 వేల 965 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిందని.. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజా బడ్జెట్ అని అభివర్ణించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వంముందుకు దూసుకుపోతుందన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనో హర్ రెడ్డి తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రాజీవ్ యువ వికాసం, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు,బీసీ రిజర్వేషన్ 42% శాసనసభ ఆమోదం హర్షణీయం అని అన్నారు.

# జర్నలిజం వృత్తిలో గౌరవంగా మెలగాలి

**•మహేశ్వరం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు కట్టె కొమ్ముల జగన్ రెడ్డి**

**•ప్రధాన కార్యదర్శిగా సాక్షి రిపోర్టర్ హేమంత్ గౌడ్**



మహేశ్వరం మార్చ్ 19 (నగరనిజం)జర్నలిస్టులు వృత్తిలో గౌరవప్రదంగా నడుచుకుంటు విలువలతో కూడిన జర్నలిజానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని మహేశ్వరం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు కట్టె కొమ్ముల జగన్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పరిధిలోని జర్నలిస్టులందరు బుధవారం సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్టులు వత్తుల రఘుపతి దోమ యాదగిరి రెడ్డి లు హాజరయ్యారు. వారి సమక్షంలో మహేశ్వరం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా కట్టె కొమ్ముల జగన్ రెడ్డిని, ప్రధాన కార్యదర్శిగా హేమంత్ గౌడ్ ను జర్నలిస్టు సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు జగన్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని అలాగే జర్నలిస్టుల సమస్యలపై ముందుకెళ్తానని ఆయన తెలిపారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టి ప్రభుత్వ అధికారులకు ప్రజల సమస్యలను తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సాక్షి రిపోర్టర్ రాజ్ కుమార్, సామాజిక తెలంగాణ రిపోర్టర్ బంటు వెంకటేష్, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ వేముల కృష్ణ, మన తెలంగాణ రిపోర్టర్ మూడవత్ కబీర్, తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ తైబజార్ , పశువుల సంత వేలం పాట.




మెదక్ బ్యూరో/నగర నిజం : తేది 19/03/2025 రోజున ఉదయం 11:00 గంటలకు పురపాలక సంఘ కార్యాలయ అవరణంలో 2025-2026 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించిన తైబజార్ మరియు పశువుల సంత వేలం పాట కమీషనర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి వేలం పాటలో తైబజార్ వేలం పాట అత్యధికంగా ఏమ్ అమృత ?36,20,000/-లకు పాట పాడి దక్కించుకున్నారు .

అలాగే పశువుల సంత వేలం పాట ప్రభుత్వం నిర్ణయించిన రేటు (?2,64,000/-)కంటే తక్కువగా పాట పాడినందున (?1,80,000/-) ఇట్టి వేలంను వాయిదా వేయడం జరిగింది మరియు తిరిగి పశువుల సంత వేలం పాటను తేది 24/03/2025 రోజున ఉదయం 11:00 గంటలకు పురపాలక సంఘ కార్యాలయ అవరణంలో నిర్వహించడం జరుగుతుంది అని మీడియా తో తెలిపారు.

# పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కు జిల్లా అధ్యక్ష పదవి పట్ల కొండా పరమేష్ గౌడ్ హర్షం

**•బీసీ బిడ్డకు గౌరవం దక్కిందన్న కొండా**

**•రాజ్ భూపాల్ గౌడ్ సారధ్యంలో జిల్లాలో బీజేపీ బలోపేతం అవుతుందని ఆషాభావం**





రాజేంద్రనగర్, మార్చి 19(నగరనిజం ప్రతిని):బడుగు బలహీన వర్గాలకు చెందిన శంషాబాద్ మండలానికి చెందిన సీనియర్ నేత పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కు భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి దక్కడం పట్ల ఆ పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. యువ నాయకుడైన రాజ్ భూపాల్ గౌడ్ కు జిల్లా అధ్యక్ష పదవి దక్కడం బీసీ బిడ్డకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మరోవైపు రాజ్ భూపాల్ గౌడ్ సారధ్యంలో రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతుందని పరమేష్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ అధిష్టానం రంగారెడ్డి జిల్లా రూరల్ బీజేపీ అధ్యక్షుడిగా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ గ్రామానికి చెందిన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను నియమించడం పట్ల కొండా పరమేష్ గౌడ్ బుధవారంనాడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుండే ఆర్ఎస్ఎస్ నాయకుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన రాజ్ భూపాల్ గౌడ్.... అనధి కాలంలోనే పార్టీ జిల్లా అధ్యక్ష పదవిని దక్కించుకోవడం ఆనందంగా ఉందన్నారు. పాల్మాకుల్ సర్పంచ్ గా, శంషాబాద్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా వివిధ పదవుల్లో కొనసాగిన రాజ్ భూపాల్ గౌడ్, ఒకసారి రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే పదవికి పోటీ చేసి ఓటమిని చవిచూసారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాబోతున్న తరుణంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కు బీజేపీ జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టడం సముచిత నిర్ణయమని కొండా పరమేష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తో పాటు పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. మరోవైపు రాజ్ భూపాల్ గౌడ్ నాయకత్వంలో రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతుందని పరమేష్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రేపు ఫ్యూచర్ సిటీపై చైతన్య సభ

- మేధావులు రాజకీయ నాయకులు భారీ సంఖ్యలో హాజరవ్వాలి
- జేఏసీ కమిటీ చైర్మన్ సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి వెల్లడి



మహేశ్వరం మార్చ్ 19 (నగరనిజం)ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలాన్ని కలపాలని డిమాండ్ చేస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకు రేపు భారీ సభ నిర్వహిస్తున్నట్లు మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ వత్తుల రఘుపతి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని కర్నాటి మనోహర్ భవనంలో మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ కమిటీ సభ్యులతో కలిసి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ కమిటీ చైర్మన్ రఘుపతి మాట్లాడుతూ మహేశ్వరం మండల పరిధిలోని అమీర్ పేట్ పద్మావతి ఫంక్షన్ హాల్లో రేపు శుక్రవారం ఉదయం 10 గంటలకు సభ నిర్వహిస్తున్నామన్నారు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మేధావులు ఉపాధ్యాయులు న్యాయవాదులు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేసెందుకు జరుగుతున్న పోరాటాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నాటి మనోహర్ అంద్యా నాయక్ పోతర్ల సుదర్శన్ కాకి ఈశ్వర్ దత్తు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని భక్తుల సౌకర్యార్థం. రాజ గోపురం నుండి గుడి వరకు చలువ పందిళ్ళు ఏర్పాటు కలెక్టర్

- ఏడుపాయల వనదుర్గ మాత అమ్మవారి దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో: నగర నిజం, మార్చి- 19, వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంగా రాజగోపురం నుండి గుడి వరకు చలువ పందిళ్లు, ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టామని,కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని కలెక్టర్ సంబంధిత తాసిల్దార్, ఆలయ అర్చకులు, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. దేవాలయ ప్రాంగణం అంతా కలియతిరిగి భక్తులు దర్శనానికి ఏ రోజు ఎంత మంది వస్తున్నారు, మంగళ, శుక్ర, ఆదివారం భక్తుల రద్దీ, సౌకర్యాల గురించి కలెక్టర్ ఆలయ నిర్వాహకులు, తాసిల్దార్స్ ను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో భక్తులకు ఎండ నుండి ఉపశమనం కలిగించడం కొరకు త్రాగునీరు .చలువ పందిళ్లు నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు ఉపయోగాలకు తీసుకురావాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సౌకర్యాలపై దృష్టి సారించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేట తాసిల్దార్ సతీష్, ఆలయ ప్రధాన పూజారి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఇందూర్ దళిత కుటుంబాలకు విరాసత్ పట్టా చేసి న్యాయం చేయాలి

- పెద్దేముల్ తహసిల్దార్ పై చర్యలు చేపట్టాలి
- కేవీపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య




నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చి 19 : వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం ఇందూర్ గ్రామానికి చెందిన సతంగారి నర్సమ్మ, సతంగారి నర్సప్ప, సతంగారి నౌజప్ప వారి తదితర దళిత కుటుంబాలకు చెందిన వారికి విరాసత్ పట్టా చేసి న్యాయం చేయాలని కోరుతూ.. పెద్దేముల్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు కేవీపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య తదితరుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. గత ఏడు సంవత్సరాలనుంచిదళిత కుటుంబాల వారికి విరాసత్ పట్టా మార్పిడి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న పెద్దేముల్ తహసిల్దార్ పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనిచో పెద్దేముల్ తహసిల్దార్ కార్యాలయం ముందు దళితులందరిని ఐక్యం చేసి ఆందోళన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నర్సప్ప నరసమ్మ లక్ష్మిబందప్ప తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారమే రిజిస్ట్రేషన్

- తప్పుడు ఆరోపణలతో మాపై బురద జల్లే ప్రయత్నం
- వాస్తవానికి తలా 17 గుంటల భూమి రావాలి
- అయినా మాకు మిగిలింది 12 గుంటల భూమి మాత్రమే
అంతకు మించి ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా తీసుకోవచ్చు

మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్, మార్చి 19:తూప్రాన్ మున్సిపాలిటీ పరిధి లోని రావెళ్ళికి చెందిన సర్వే నంబర్ 97/రు లో బూర్గుల వెంకటమ్మ కుటుంబానికి చెందిన ఐదుగురు తాతలు, తండ్రులకు సంబంధించి వారి వారసులకు వారసత్వంగా తలా 17 గుంటల భూమి రావాల్సి ఉండగా, నలుగురు వారసులకు మనిషికి 17 గుంటల భూమి యథాతథంగా ఉంది. కానీ వారి ఐదుగురు వారసులలో ఒకడైన బూర్గుల పాపిరెడ్డికి మాత్రం 12 గుంటల భూమి మాత్రమే ఉంది. కారణం పాపిరెడ్డికి చెందిన 17 గుంటల భూమిలో నుండి ఐదు గుంటల భూమి 44వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణలో పోయింది. దీంతో తనకు మిగిలి 12 గుంటల భూమిలో సుమారు గత 15 ఏళ్ళ క్రితం అప్పటి గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకారం అన్ని అనుమతులతో ఓ ధాబాతో పాటు, మరో షెడ్డును నిర్మించారు. దీంతో డోర్ నెంబర్ 3-65/2/బి కేటాయించగా, డోర్ నెంబర్ 3-65/2/బి పార్ట్ గా రిజిస్ట్రేషన్ సైతం చేసుకున్నారు. తూప్రాన్ మున్సిపాలిటీకీ ప్రతీ ఏటా పన్ను కూడా చెల్లిస్తున్నారు. అనంతరం 5 గుంటల భూమి మిగిలింది. పార్కింగ్ పోను, మిగిలిన భూమిలోంచి 4 గుంటల భూమి ని, 484 చదరపు గజాలగా నాలా కన్వర్షన్ చేసుకున్నారు. కాగా పాపిరెడ్డికి సోదరుడి వరస అయ్యే గోవర్ధన్ రెడ్డి కి ఉన్న 17 గుంటల స్థలానికి రోడ్డు లేకపోవడంతో ఎక్కడ రోడ్డు కొనుగోలు చేయాల్సి వస్తుందో అని డబుల్ రిజిస్ట్రేషన్, త్రిబుల్ రిజిస్ట్రేషన్ పేరిట గోవర్ధన్ రెడ్డి అండ్ కో డ్రామాలు ఆడుతున్నాడని, ఇలా చేస్తే పరువు నష్టం దావా వేయడానికి సైతం వెనకాడమని, తాటాకు చప్పుళ్ళకు బెదిరేది లేదని, న్యాయం కోసం తాము ఎంతవరకైనా వెళతామన్నారు.గ్ ఏదైనా ఉంటే లీగల్ గా వెళ్ళాలి కానీ చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదని బాధిత కుటుంబ సభ్యులు తూప్రాన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

# చట్టసభల్లో బీసీ మహిళలకు 50% సబ్ కోటా ఇవ్వాలి

- ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి
- జాతీయస్థాయిలో కుల గణన చేపట్టాలి
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ డిమాండ్
- ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు సెమినార్లు
- తాండూర్ బిసి మహిళా అధ్యక్ష కార్యదర్శుల అనిత మంజుల ఆధ్వర్యంలో సంఘీభావ కార్యక్రమం
- పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు కుల సంఘాల నాయకులు



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చి 19 ::::పార్లమెంట్లో ఆమోదం పొందిన మహిళా బిల్లులో జనాభా ప్రకారం బీసీ మహిళలకు సబ్ కోట ఇవ్వాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం రోజు తాండూరు పట్టణంలో బిసి మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి మంజుల ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి ఢిల్లీలో బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలు, సెమినర్లకు మద్దతుగా తాండూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలి వద్ద వారికి సంఘీభావంగా మద్దతు తెలుపుతూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు కేటాయించిన 33% రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ మహిళా సబ్ కోటకు రాజ్యాంగబద్ధంగా రక్షణ కల్పించాలని కాలయాపన చేయకుండా బీసీ మహిళలకు సబ్ కోట కోసం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని రాజ్ కుమార్ కోరారు. బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని చట్టంతోనే బీసీలకు, మహిళలకు న్యాయం దక్కుతుందన్నారు. రాజకీయ రిజర్వేషన్లతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో కూడా బీసీ మహిళలకు 50% రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని, జాతీయస్థాయిలో కుల గణన చేపట్టాలని కేంద్రంలో బీసీల అభివృద్ధికి ఓబీసీల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు సయ్యద్ సుకుర్, మహిళా సంఘం నాయకురాలు ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, కార్యదర్శి జగదీశ్వరి, బషీరాబాద్ మండల అధ్యక్షురాలు వీరమణి, యాలాల మండల బీసీ సంఘం అధ్యక్షులు లక్ష్మణ చారి, బీసీ సోషల్ మీడియా ఇంచార్జ్ బస్వరాజ్, నాయి బ్రాహ్మణ అధ్యక్షులు పరమేష్, కుమ్మరి సంఘం అధ్యక్షులు పాండు, ఆరెకటిక యువ నాయకులు సురేష్, ముదిరాజ్ యువజన సంఘం నాయకులు రాము, ముదిరాజ్ బహుజన యువ నాయకులు శివకుమార్, జుంటుపల్లి వెంకట్, గిరిజాపురం రమేష్, శ్రీధర్, యాసర్, బీసీ నాయకులు మంతటి రాజు, బాబాగౌడ్, మోచి రాజు, అవేష్, రజక నరసింహ, శ్రీనివాస్, నవీన్, మహిళా సంఘం ప్రతినిధులు శోభ, జ్యోతి, నర్సమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కిడ్స్ క్లబ్ ప్రీస్కూల్ ప్రారంభోత్సవం



బడంగ్పేట్, మార్చి 19 (నగర నిజం): అల్మాస్‌గూడ న్యూ మధురానగర్ రోడ్ నంబర్ 1లో కులకర్ణి భార్గవి, మధుసుధన్ నేతృత్వంలో కిడ్స్ క్లబ్ ప్రీస్కూల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరై, స్కూలు యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కిడ్స్ క్లబ్ ప్రీస్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ తమ స్కూల్లో ప్లే గ్రూప్, నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంప్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు ఒంగేటి ప్రభాకర్ రెడ్డి, పెదబావి సుదర్శన్ రెడ్డి, 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎదుల్ల ప్రతాప రెడ్డి, న్యూ మధురానగర్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, ఇంద్రహిల్స్ కాలనీ అధ్యక్షుడు సోమయ్య, శ్రీహిల్స్ కాలనీ ప్రెసిడెంట్ వెంకటేష్, జనరల్ సెక్రటరీ కె. శ్యామ్ రావు, సెక్రటరీ విష్ణు వర్ధన్ రెడ్డి, ట్రెజరర్ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాలనీ సభ్యులు, స్థానికులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు భారీ సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేశారు.

## చిన్న , మధ్యతరహా సంస్థలులకు రుణాల పంపిణీపై జిల్లా కలెక్టర్ సూచనలు




రంగారెడ్డి/ నగర నిజం : రంగారెడ్డి జిల్లాలో చిన్న వ్యాపారాలు, మధ్యతరహా పరిశ్రమలు అధికంగా ఉన్న నేపథ్యంలో, వీటిని మరింత ప్రోత్సహించేందుకు సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థలు ద్వారా రుణాలను ఎక్కువగా అందించాల్సిందిగా బ్యాంక్ అధికారులకు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖరీఫ్, రబీ సీజన్లకు కేటాయించిన రుణ లక్ష్యాలు, సాధించిన ప్రగతి, రానున్న సీజన్‌లో రైతులకు అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణాల పంపిణీని వేగవంతం చేయాలని సూచించారు.కొన్ని బ్యాంకులు లక్ష్యాలను సాధిస్తున్నప్పటికీ, మరికొన్ని వెనుకబడుతున్నాయని, క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ వంద శాతం లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలను అందించాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే, ఎస్ హెచ్ జి గ్రూపుల యూనిట్ల గ్రౌండింగ్‌లో జాప్యం జరుగుతుందని తెలుపగానే, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యారుణాలు, గృహనిర్మాణ రుణాలను తక్కువగా మంజూరు చేసిన బ్యాంకులు తమ లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. మెప్మా ద్వారా స్వయం ఉపాధి కల్పించే పథకాలు, బ్యాంక్ లింకేజీ రుణాలను త్వరితగతిన అమలు చేయాలని తెలిపారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ, ఆర్బిఐ మార్గదర్శకాల ప్రకారం అన్ని బ్యాంకులు అధికంగా పంట రుణాలను మంజూరు చేయాలని సూచించారు. రైతులు మనీ లెండర్ల వద్ద రుణాలు తీసుకున్నట్లయితే, వారికి బ్యాంక్ రుణాలు అందించి ఆ సమస్య నుంచి వారిని రక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ కుసుమ, నాబార్డు ఏజీఎం, వ్యవసాయ శాఖ అధికారి నర్సింహ రావు, జిల్లా పరిశ్రమల మేనేజర్ శ్రీలత, మెప్మా పీ.డి మల్లీశ్వరి, వివిధ బ్యాంకర్లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులోకి సాండ్ బజార్లు





హైదరాబాద్ / నగర నిజం : నగర ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన ఇసుకను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగర పరిసర ప్రాంతాల్లో ప్రతి 30 కిలోమీటర్లకు ఒక సాండ్ బజార్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ ఏరావతారి తెలిపారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వట్టినాగులపల్లిలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్‌ను ఆయన రాష్ట్ర గనులు భూగర్భ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, డైరెక్టర్ శశాంకతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ ఏరావతారి మాట్లాడుతూ, ఇసుక సరఫరాలో దళారుల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రస్తుతం సన్నా ఇసుకను రూ.1,800, దొడ్డు ఇసుకను రూ.1,600లకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే విధంగా ఏర్పాటు చేయగా, రవాణా ఖర్చు అదనంగా ఉంటుందని వెల్లడించారు. 365 రోజులూ ఈ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ మాట్లాడుతూ, గృహ నిర్మాణాలకు తక్కువ ధరలకు ఇసుక అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో సాండ్ బజార్లు ఏర్పాటు చేయడం వల్ల దళారుల ప్రభావం తగ్గి ప్రజలకు నేరుగా తక్కువ ధరలకే ఇసుక లభిస్తుందని అన్నారు. రాష్ట్ర గనులు భూగర్భ శాఖ డైరెక్టర్ శశాంక మాట్లాడుతూ, నగరంలో ఇసుకకు ఉన్న విపరీతమైన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని, నాణ్యమైన ఇసుక సరఫరా కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ సుశీల్ కుమార్, ఏ. డి మైన్స్ నర్సిరెడ్డి, ఆర్డీఓ వెంకట్ రెడ్డి, బిల్డర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బోయ రాములమ్మను పరామర్శించిన మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 19 పాన్ గల్ మండలం మహమ్మదాపూర్ గ్రామానికి చెందిన బోయ మహీంద్రా భార్య రాములమ్మ కిడ్నీ, లివర్ కు సంబందించినటువం వ్యాధితో అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బుధవారం నాడు విషయం తెలుసుకున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ ఎక్సైజ్.టూరిజం.సాంస్కృతిక.పురావస్తు శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంటనే స్పందించిన మంత్రివర్యులు హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించడం జరిగింది వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నటువంటి మంత్రివర్యులు సీఎం సహాయ నిది నుండి వారికి తక్షణ సహాయం కింద ఐదు లక్షల రూపాయల ఎల్ ఓ సి ని మంజూరు కోసం పెట్టడం జరిగింది మెరుగైన వైద్యం అందించాలని. డాక్టర్లకు కోరడం జరిగింది హాస్పిటల్ దగ్గరికి మా కోసం వచ్చినటువంటి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు వెంటనే స్పందించి ఈ యొక్క సాయం చేసినందుకు ప్రత్యేకమైన ధన్యవాదములు మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ లు తెలిపారు

# ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం పొందినందుకు విజయోత్సవ సంబరాలు




వనస్థలిపురం/నగర నిజం : ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం పొందినందుకు మిరియాల గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నాయకపు మల్లేష్ ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని వైదేహి కమాన్ కూడలి వద్ద విజయోత్సవ సంబరాలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితం నేడు నెరవేరడంతో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణా సంచులు కాల్చి సంబరాలను నిర్వహించుకున్నారు. అనంతరం నాయకపు మల్లేష్ మాట్లాడుతూ ఈ బిల్లును ఆమోదించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, మందకృష్ణ మాదిగ చేసిన 30 ఏళ్ల పోరాటపటిమకు మంచి విజయం వచ్చిందని, మాదిగ సామాజిక వర్గం ఆయనకి ఎప్పుడు రుణపడి ఉంటుందని అన్నారు. ఈ బిల్లు వల్ల మాదిగలకు సమూచిత న్యాయం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ బిల్లుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరుగు ఎల్లయ్య సారు టీచర్, మహంకాళి క్రాంతికుమార్, ఇరుగు వినయ్, కొమ్ము లింగయ్య, కొమ్ము మల్లేష్, కొమ్ము వెంకన్న, నాయకపు మహేందర్, నాయకపు నవీన్, ఇరుగు శ్రీనివాస్, కొమ్ము మల్లయ్య, ఇరుగు నాగేష్, ములకలపల్లి వెంకన్న, కొమ్ము అంజయ్య, వంగూరి రామల్లు, ఇరుగు శ్రీను, నాయకపు వెంకన్న, ఇరుగు సైదులు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, తల్లిదండ్రులకు ముఖ్యమైన సూచనలు

రంగారెడ్డి/ నగరనిజం: 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన (సెకండరీ స్కూల్ సర్టిఫికేట్) పరీక్షలు మార్చి 21, 2025 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని రంగారెడ్డి జిల్లా విద్యా అధికారి (%ణజుూ%) తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యా సంస్థలు పాటించాల్సిన ముఖ్యమైన మార్గదర్శకాలను ప్రకటించారు.

**• విద్యార్థుల కోసం సూచనలు:**

**1. సమయపాలన:**

పరీక్ష ప్రారంభానికి కనీసం 60 నిమిషాల ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.

ఉదయం 9.35 గంటల తర్వాత గేట్లు మూసివేయబడతాయి. ఆలస్యంగా వచ్చే వారికి అనుమతి ఇవ్వబడదు.

-పరీక్షా కేంద్రాన్ని ఒక రోజు ముందు సందర్శించడం మంచిది.

**2. అవసరమైన పత్రాలు:**

హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలి.

హాల్ టికెట్ వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే పాఠశాల అధికారులకు తెలియజేయాలి.

**3. పరీక్షా సామగ్రి:**

నీలం లేదా నలుపు బాల్ పాయింట్ పెన్నులు మాత్రమే అనుమతించబడతాయి.

జెల్ పెన్నులు, రంగు సిరాలు, దిద్దుబాటు ద్రవం వంటివి అనుమతించబడవు.

అవసరమైన స్టేషనరీ పారదర్శక పర్సులో తీసుకెళ్లాలి.

**4. ప్రశ్నపత్రానికి సమాధానం:**

సమాధానం రాయే ముందు ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదవాలి.

చదివేందుకు స్పష్టంగా రాయాలి.

ముందుగా సులభమైన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి, తర్వాత కష్టమైన వాటిని ప్రయత్నించాలి.

**5. ఆరోగ్యం, శ్రేయస్సు:**

పరీక్షకు ముందు రోజు తగినంత నిద్రపోవాలి.

తేలికపాటి, ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవాలి.

ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉండాలి.

**తల్లిదండ్రుల కోసం సూచనలు:**

మద్దతు, ప్రోత్సాహం:

ఇంట్లో ఒత్తిడి లేకుండా సానుకూల వాతావరణం కల్పించాలి.

పిల్లల పనితీరును ఇతరులతో పోల్చకుండా ప్రోత్సహించాలి.

**పోషకాహారం, విశ్రాంతి:**

తగినంత నిద్ర, సమతుల్య ఆహారం అందించాలి.

జంక్ ఫుడ్, కెఫిన్ కలిగిన పానీయాలను నివారించాలి.

**రవాణా, సమయపాలన:**

పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకునేలా చూసుకోవాలి.

ఒక రోజు ముందు పరీక్షా కేంద్రాన్ని గుర్తించడం మంచిది.

**భావోద్వేగ మద్దతు:**

పిల్లల ప్రయత్నాలను ప్రోత్సహించాలి, ఒత్తిడికి గురి చేయకూడదు.

వారు ఎదుర్కొనే సమస్యలను అర్థం చేసుకుని, మానసికంగా ధైర్యం చెప్పాలి.

**పాఠశాలలు, పరీక్షా కేంద్రాల కోసం సూచనలు:**

విద్యార్థులకు తగిన దూరంతో సీటింగ్ ఏర్పాటు చేయాలి.

పరిశుభ్రమైన తాగునీరు, ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండాలి.

పరీక్షా కేంద్రాల్లో కెమెరాలు పనిచేయాలి.

సిబ్బంది అప్రమత్తంగా ఉండి, పరీక్షలు సజావుగా నిర్వహించాలి.

పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరికీ రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అభినందనలు తెలియజేస్తోంది. సమయ నిర్వహణ, సమగ్ర సిద్ధత, నమ్మకంతో పరీక్షలు రాయాలని కోరుతోంది. కంట్రోల్ రూమ్ నంబర్లు: 7032253057, 9676016539. జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి జిల్లా

# బడ్జెట్లో బీసీలకు అన్యాయం

**• బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు ఆవేదన**



హైదరాబాద్/ నగర నిజం : బుధవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కులసాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు బొడ్డుపల్లి కృష్ణ, చింతకింది కుమారస్వామి లతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు అన్యాయం జరిగిందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రతి బడ్జెట్లో 20వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని ఐదు సంవత్సరాలలో బీసీల సంక్షేమానికి లక్ష కోట్లు ఖర్చు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాడు ప్రకటించినదని, గత బడ్జెట్లో 9,000 కోట్లు మాత్రమే కేటాయించారని, ఈ బడ్జెట్లో 11,405 కోట్లు మాత్రమే కేటాయించారని రెండు సంవత్సరాల బడ్జెట్ లు కలిపితే 20 వేల కోట్ల అయిందని, రెండు సంవత్సరాలకు కలిపి 40 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా రెండు బడ్జెట్లు కలిపి కేవలం 20వేల కోట్లు మాత్రమే కేటాయించి 50% అన్యాయానికి గురి చేశారని ఆయన అన్నారు. 15% జనాభా కలిగిన ఎస్సీలకు 40,000 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని, ఏడు శాతం జనాభా ఉన్న ఎస్టీలకు 17వేల కోట్లు కేటాయించడాన్ని కూడా హర్షిస్తున్నామని 56% బీసీలకు 11వేల కోట్లు మాత్రమే కేటాయించడాన్ని తీవ్రంగా అక్షేపిస్తున్నామని 48 గంట క్రితం బీసీ రిజర్వేషన్ బిల్లు కు శాసనసభలో ఆమోద ముద్ర వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం 48 గంటలు గడవక ముందే బీసీలను తీవ్ర నిరాశ పరచిందని ఆయన అన్నారు.

# రుచికరమైన మటన్ హలీమ్ కు కేంద్రంగా ఎల్బీనగర్ లోని అమృతం మటన్ హలీం సెంటర్






ఎల్బీనగర్/నగర నిజం : ఎల్బీనగర్ కామినేని పక్కన లోయర్ ఫ్లైఓవర్ ప్రారంభం లోని ఎడమ పక్కన ఉన్న పాత బాట షో రూమ్ లో చిట్టి బిర్యానీ రెస్టారెంట్ వ్యవస్థాపకులు నగేష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన అమృతం మటన్ హాలిం సెంటర్ లో రుచికరమైన మటన్ హాలీం లభిస్తుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద అనుభవం గల చెఫ్స్ తో సరికొత్త రుచితో, ప్యూర్ నెయ్యితో, సేంద్రియ మసాలా దినుసులతో, కాజు పిస్తా మిశ్రమాలతో తయారైన మటన్ హాలీం అందుబాటు ధరల్లో లభిస్తుందని తెలిపారు. ప్యూర్ మటన్ తో తయారు చేయబడిన హాలీం మా వద్ద లభిస్తుందని ఎలాంటి వదంతులను నమ్మొద్దని అన్నారు. అదే విధంగా హాలీంతో పాటు మా వద్ద అన్ని రకాల బిర్యాని, వెజ్ అండ్ నాన్ వెజ్ పకోడీలు, ఇరానీ చాయ్, స్నాక్స్, బేకరీ ఐటమ్స్, బాదంపాలు సరికొత్త రుచులతో లభిస్తాయని అన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9121840366, 8790840366నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు. జొమాటోలో కూడా మా సేవ లభిస్తాయని అన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం పట్ల నిబద్ధతతో కూడిన ప్రజా బడ్జెట్

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



నగరనిజం తాండూర్ ప్రతినిధి మార్చి 19:::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 26 సంవత్సరాల కి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ రూ. 3,04,965 కోట్లతో తెలంగాణ ప్రగతి పద్దు. రాష్ట్ర బడ్జెట్ పై అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సహచర ఎమ్మెల్యేలతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రసంగించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క కి తాండూరు నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు. 15 మాసాలలో దేశంలో ఎవరు చేయని సాహసాన్ని, సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి చేశారు. ఎలక్షన్ ప్రచారంలో 6 గ్యారంటీలు చెప్పాం. తక్కువ కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు, రూ.500 కు సిలిండర్, 200 యూనిట్స్ కరెంటు ఫ్రీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నామని అన్నారు. రైతాంగానికి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ చేయడం జరిగింది. లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయించడం సంతోషకరమైన విషయమని అన్నారు. లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు కు బడ్జెట్ కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , స్పీకర్ ప్రసాద్ తదితర మంత్రులందరికీ ధన్యవాదాలు.

# పదవ తరగతి విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయాలి

**• ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన పాస్టరమ్మలు**









ఎల్బీనగర్, మార్చ్ 19 (నగర నిజం ): ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఫౌండర్ అండ్ హనరబుల్ ప్రెసిడెంట్ అర్చ్ బిషప్ డాక్టర్స్ ఎం. ఎస్ దయానంద్ పర్యవేక్షణలో ఎల్బీనగర్ పాస్టరమ్మల ప్రేయర్ ఫెలోషిప్ ఈరోజు ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్.బి.హెచ్ కాలనీలోని క్రైస్ట్ టెంపుల్ లో పాస్టరమ్మ శూలమతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫెలోషిప్ లో ప్రసంగికురాలుగా రియల్ ఇండియా మినిస్ట్రీస్ నుండి సిస్టర్ సుజాత రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక స్త్రీ లేదా ఒక పాస్టరమ్మ ఏ విధంగా తన ఇంటిని నిర్మించుకోవాలో, ఒక కుటుంబం ఎలా జీవించాలో, ప్రభువు కోసం ఎలా జీవించాలి, కుటుంబాన్ని ఎలా సరిదిద్దుకోవాలి, సంఘానికి, సేవకు ఎంత ప్రాముఖ్యత ఇవ్వాలి అనే అంశాలపై చక్కగా వివరించారు. అర్చ్ బిషప్ దయానంద్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు మనోధైర్యాన్ని కోల్పోకుండా నిర్భయంగా పరీక్షలు రాయాలని... మంచి ర్యాంక్ తో పాస్ కావాలని ప్రభువును ప్రార్థించామని తెలిపారు. త్వరలో యూత్ ఫెలోషిప్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సారి కూడా ఫతుల్లాగూడ లోని గ్రేవి యార్డ్ లో సన్ రైస్ సర్వీస్ నిర్వహించెందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ కోశాధికారి ఏ. బి ప్రసాద్, పాస్టరమ్మల ఫెలోషిప్ అధ్యక్షురాలు సంధ్యారాణి, కార్యదర్శి గ్రేస్ కుమారి, కోశాధికారి కమల, ఉపాధ్యక్షురాలు కృపా సుధర్శన్, దేవ కృపా, ఫెలోషిప్ సభ్యులు, దైవజనులు పాల్గొన్నారు.

# అత్యధికంగా బీసీలను ఈ సభ్యత్వ కార్యక్రమంలో చేర్పించండి : ధూళిపాల ధనంజయ



నాగోల్/ నగర నిజం: సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం ఎస్.ఏ డాంగే భవన్ నాగోల్ లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి గాను సభ్యత్వ చేర్పింపు కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ధూళిపాల ధనంజయ నాయుడు (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) మంగళవారం నాడు ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా, ఉప్పల్ మండలం, ఎల్బీనగర్ నియోజకవర్గంలో అత్యధికంగా బీసీలను మన సంఘంలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన, జన గణనలో, కుల గణన చేసి కామారెడ్డిలో డిక్లేర్ చేసినటువంటి బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపచేసినందుకు రాష్ట్ర ప్రభుత్వనికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ శాసనసభ తీర్మానం ఆమోదింపజేసిన రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నటువంటి బీసీల కళ నెరవేరడానికి మార్గం సుగమయిందని, ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి మోడీని ఒప్పించి పార్లమెంట్లో కూడా అమలు అయ్యేటట్టు చూడాలని అందుకు అన్ని సంఘాల వాళ్ళని అన్ని పార్టీల వాళ్ళని ఢిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు. వివిధ బీసీ సంఘాల ఉద్యమాలు, మేధావి వర్గం, సామాజికవేతలు, ప్రభుత్వ రంగాల నిపుణులు, బిసి కమిషన్ కృషి వల్లనే ఈనాడు శాసనసభలో బిల్లు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. అనంతరం సిపిఐ పార్టీ మేడ్చల్ జిల్లా నాయకులు బొడ్డు పల్లి కృష్ణ మాట్లాడుతూ బీసీ హక్కుల సాధన సమితి సభ్యులుగా లక్ష మందిని చేర్పిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్ కి శ్రీనివాస్ కి డి. నిరంజన్, జగన్ యాదవ్, ప్రభాకర్, ఆంజనేయులుకు సభ్యత్వం అందజేసి ప్రారంభించారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తెలంగాణ బడ్జెట్ అద్భుతం

- అన్ని వర్గాల ప్రజలకు న్యాయం
- బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల అభివృద్ధికి దిక్సూచి
- యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన రాష్ట్ర రెండో బడ్జెట్
- కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



కూకట్పల్లి మార్చి 19,(నగర నిజం ప్రతినిధి నగేష్) :సీఎం రేవంతన్న, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఈ రోజు ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి తగిన మేరకు కేటాయింపులు చేయడం హర్షణీయం.డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబింబిస్తుంది.ఒక వైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమాన్ని సమతుల్యత చేస్తూ రాష్ట్ర బడ్జెట్ దిశానిర్ధేశం చేసేలా ఉంది.రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉంది.యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్‌ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రసంసానీయం.సవాళ్ళపై స్వారీ చేస్తూనే రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుంది.అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్కకి. శాసనమండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబుకి అభినందనలు తెలిపారు.

# వనపర్తి జిల్లాలో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠా అరెస్టు

- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్





వనపర్తి జిల్లా : నగర నిజం మార్చి 19 (ప్రతినిధి ఎర్రమును బాలరాజు) వనపర్తి జిల్లాలో పగటి పూట ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న బుధవారం నాడు అరెస్టు చేసి జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ జలగరి ముత్తు తండ్రి ఆనంద్, ప్యాటగడ్డ, వనపర్తి టౌన్,దుల్లోల రాజు తండ్రి చంద్రయ్య, గాంధీనగర్ కాలనీ, వనపర్తి టౌన్. వీరు తాగుడుకు, జల్సాలు, కోడి పందేలు ఆడుటకు ఆడటం, ఇతర వ్యసనాలకు అలవాటుపడి త్వరగా ఎలాంటి కష్టం చేయకుండా డబ్బులు సంపాదించాలని తప్పుడు దారిలో గొర్రెల దొంగతనం చేసి పోలీసులకు పట్టుడి జైలుకు వెళ్ళిన సంఘటన పానగల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.గతంలో జైలుకు వెళ్ళిన సమయములో జైలులో జడ్చర్లకు చెందిన మూర్తి పరిచయమయ్యిడు. తాళం వేసిన ఇండ్లల్లో దొంగతనం చేస్తే బంగారు, వెండి వస్తువులు, నగదు దొరుకుతాయి. బంగారు, వెండి వస్తువులను అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయని నమ్మించాడు. అతని మాటలకు ఆశపడిన నిందితులను పగటి పూట తాళం వేసి ఉన్న ఇళ్ళపై రెక్కి నిర్వహిస్తారు. పథకం ప్రకారం ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగుల గొట్టి బీరువాలో ఉన్న బంగారు, వెండి వస్తువులు, నగదును దొంగిలించుకు పోవడం అలవాటుగా మార్చుకున్నారు.

- **నేరస్తుల వివరరాలు**

ఎ 1 జలగరి ముత్తు తండ్రి కీ ఆనంద్, వయసు: 31 సంవత్సరాలు, కులం: జలగరి, వృత్తి: మేస్త్రి, నివాసం ప్యాటగడ్డ, వనపర్తి టౌన్, ఎ 2 దుల్లోల రాజు 5/0 చంద్రయ్య, వయస్సు: 30 సంవస్తరాలు, కులం: తెలుగు, వృతి: మేస్త్రి, నివాసం గాంధీనగర్ కాలనీ, వనపర్తి టౌన్. ఎ 3 బొల్లిమోని అంజి ఏ స్వామి 5/0 శ్రీనివాసులు, వయసు: 26 సంవత్సరాలు, కులం:బోయ, వృత్తి: మేస్త్రి మరియు డ్రైవర్ నివాసం శ్రీనివాసపురం గ్రామం వనపర్తి మండలం.ఎ 4 కిట్టు అనే పై వ్యక్తులు చేసిన నేరములు: 16 దొంగతనం కేసులు వనపర్తి జిల్లాలో, 08 దొంగతనం కేసులు నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ మండలాల్లో పాల్పడి బంగారు, వెండి, నగదులను దోచుకున్నారు. ఈ విధంగా దొచుకున్న సొమ్మునుజల్సాలకువినియోగించుకున్నారు.ఎ 3 బొల్లిమోని అంజి .ఎ 4 కిట్టు పరారి లో ఉన్నారు.

**నేరస్తుల నుండి స్వాదీనం**

5 తులాల బంగారం, 3 లక్షల రూపాయలు. స్వాధీనం నేరస్తులను పట్టుకుని, వారి నుండి నగదును మరియు బంగారు వస్తువులను స్వాదీనం చేసుకోవటానికి సహకరించిన పోలీసు అధికారులు,సిబ్బందిని సిసిఎస్ సీఐ, రవిపాల్, వనపర్తి సీఐ,కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, చిన్నంబావి ఎస్సై, జగన్ వీపనగండ్ల ఎస్సై, రాణి, సిసిఎస్ ఎస్సైలు,జయన్న, రామరాజు. ఏ ఎస్సై, తిరుపతి రెడ్డి , ఐటి కోర్ సిబ్బంది, గోవింద్ మురళి కానిస్టేబుళ్లు, మురళి,సమరసింహా రెడ్డి, అభిషేక్, రాజ మోహన్,నవీన్ గౌడ్,రాంగోపాల్ వర్మ, అశోక్,అరవింద్, జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ అభినందించి నగదు రివార్డు అందజేశారు ,కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు వనపర్తి సిఐ కృష్ణ ఎస్సైలు పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో ఘనంగా ఇంటర్నేషనల్ వాసవి మహిళా సమైక్య కార్యక్రమం



నాగోల్/నగరనిజం : నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో ఉప్పల రాజ్యలక్ష్మి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వాసవి మహిళా సమైక్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీ వెంకటేష్, నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణ, పేరాల శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు రాజకీయ, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో సమర్థవంతంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు అన్ని రంగాల్లో కృషి చేస్తూ అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని పేర్కొన్నారు. చట్టసభల్లో మహిళలకు రావాల్సిన ప్రాతినిధ్యం తప్పకుండా కల్పించాలన్నారు. ఉప్పల రాజ్యలక్ష్మి మాట్లాడుతూ బేటి బచావో – బేటి పడావో' నినాదాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, బాలికలు ఉన్నత విద్య పొందడానికి సహాయపడాలని చెప్పారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వాసవి మహిళా సమైక్య ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు మహిళలకు కుట్టుమిషన్లు, సైకిళ్లు, స్కూటీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళలు సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాటకు కట్టుబడి ఉంటుంది

- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
- కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం
- రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి లో ప్రకటన
- ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ సూచన ప్రకారం చర్యలు
- అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి పాస్ చేయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం
- భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తుంది
- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



కూకట్పల్లి మార్చి19,(నగర నిజం ప్రతినిధి నగేష్):కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేయించడం అభినందనీయమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కే.పి.హెచ్.బి కాలనీలో ఎస్ ఎస్ ఆర్ కార్యాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశానికి స్వతంత్రం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ దేశంలో ప్రాజెక్టులు కట్టింది, పరిశ్రమలు పెట్టి ఈ దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషించిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదింప చేయడం బీసీ వర్గాలకు భవిష్యత్తులో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎంతో న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో సైతం ఇచ్చిన హామీల కట్టుబడి పని చేస్తూ రాష్ట్ర సమాగ్రాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లతోపాటు ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు సైతం అసెంబ్లీలో పెట్టి ఆమోదింప చేయడం ఇది దేశ రాజకీయ చరిత్రలో మరుపురాని ఘట్టమన్నారు.ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, కంటెస్టూడ్ కార్పొరేటర్ బి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ యాదవ్, రాజు ముదిరాజ్, కొమ్ము బాబురావు, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన అంటే డబ్బాలు తొలగించడమేనా

- ఆయనకు సహకరించలేదని మహిళ కిరాణకొట్టును తొలగించిన పంచాయతి కార్యదర్శి



నాగర్ కర్నూల్ జిల్లా( మార్చి 19 నగరనిజం) కొల్లాపూర్ నియోజకవర్గం పరిశిలో పాన్ గల్ మండలం పరిధిలోని జమ్మాపూర్ లో ఓ కుటుంభం 30 సంవత్సరాలుగా తల్లిగారి గ్రామంలో నివాసం ఉంటుంది. గత 5 సంవత్సరాల క్రితం భార్య భర్తలకు ఆరోగ్య సమస్యలు రావడంతో కుటుంబపోషణ ఇబ్బందిగా మారితే ఆనాటి సర్పంచ్ కు సమస్యను మొరపెట్టుకుంటే కిరాణా కొట్టు పెట్టుకోవడానికి గ్రామసభలో (2019) నాడు నేటి కాంగ్రెస్ మంత్రి జూపల్లి కృష్ణారావు 2019 లో బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు. జూపల్లి కృష్ణారావు గెలిపించిన సర్పంచ్ చెన్నమ్మ నాగరాజ్ ఆద్వర్యంలోనే తీర్మానం చేసి ఆదేగ్రామంలో ప్రభుత్వ ఖాళీస్థలం లో కిరాణా డబ్బా పెట్టుకోమని తీర్మాణం చేశారు. అయిదు సంవత్సరాలు గడిచాయి ఎవ్వరికీ ఏ సమస్య రాలేదు, ఏ పంచాయతీ కార్యదర్శికి ఏ సమస్య రాలేదు. కానీ ఇటీవలే సంవత్సరం క్రితం (2023) ఎమ్మెల్యే ఎన్నికలు అయిపోయాయి. అయిపోగానే జమ్మాపూర్ కు కొత్త పంచాయతీ కార్యదర్శి వచ్చారు. ఈ కార్యదర్శి అనుదినం ఆ కిరాణాకొట్టు మహిళతో మామూళ్లు వసూలు చేయడం, డబ్బులు వసూలు చేయడం మొదలుపెట్టాడు. అక్కడికి ఆగలేదు ఆయనకు మరో విధంగా సహకరించాలని పలుమార్లు ఒత్తిడి తెచ్చారు.కానీ



ఆమె ఆ పనికి నిరాకరించింది.ఇది మనసులో పెట్టుకున్న కార్యదర్శి మరో మహిళతో ఆ కిరాణా డబ్బా స్థలం నీది అని డబ్బా పై దాడి చేయించాడు. పలుమార్లు ఆ కిరాణా కొట్టు మహిళ పోలీసులకు పిర్యాదు చేసిన అధికార పార్టీ నేతలుపోలీసులకు ఫోన్ చేసి కేసు నమోదు కానీయలేదు. ఒకరోజు కిరణకొట్టు మహిల ఊళ్ళో లేనప్పుడు ఆ డబ్బను పంచాయతీ కార్యదర్శి పారిశుధ్య కార్మికుల సహకారంతో డబ్బను పగులగొట్టారు. ఆసమయంలో డబ్బాలో 300000 లక్షల విలువైన సామాను,30000, రూపాయల విలువగల కూలింగ్ ఫ్రిజ్, లోను నుండి తీసుకున్న 50000 రూపాయలు ఉన్నాయి. ఇప్పటికీ ఆయా వస్తువులు,డబ్బులు ఎక్కడ ఉన్నాయో తెలుపలేదు. ఇటీవల ఆ కిరణకొట్టు మహిళ ఆస్పత్రినుంచి ఇంటికి వచ్చి ఉన్నది.అప్పటినుంచి మళ్ళీ రోజూ డబ్బా మొత్తం తొలగించు అని ఒత్తిడి తెచ్చారు. ఇటీవలే ఆమహిళ కులసంఘం జాతీయ, రాష్ట్ర జిల్లా నాయకులు జమ్మాపూర్ గ్రామానికి వచ్చి పరిస్థితులు ,అక్కడే అంబెడ్కర్ విగ్రహం పెట్టుకుంట డబ్బను కొంచెం పక్కకు పెట్టుకో అదే స్థలం పెర్మనెంట్ కాదు అంబెడ్కర్ విగ్రహం నిలబెట్టక పెర్మనెంట్ ప్లేస్ మీ ఊరి కి వచ్చి అందరితో మాట్లాడి సరిచేపిస్తాము అని చెప్పి వెళ్లారు. ఆ కిరాణా కొట్టు మహిళ మరుసటి రోజు డబ్బను పక్కకు జరిపింది. అయినా పంచాయతీ కాధ్యదర్శి తృప్తి చెందక ఆ పరిసర ప్రాంతాల్లో నీ డబ్బా ఉండకూడదని, మండల పంచాయతీ అధికారి చెప్పిన వినకుండా డబ్బాను గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో తీసుకొని కొత్త గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ఉంచడం జరిగింది.పై అధికారులు చెప్పిన వినకుండా ఎదో మనసులో మనసులో పెట్టుకొని ఇంత దారుణంగా మహిళ ను ఇబ్బంది పెడుతున్న సదరు పంచాయతీ కార్యదర్శిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేసింది. తెలంగాణ లో జరుగుతున్న ప్రజాపాలనలో ఇలాంటి విధానాలు ఏమిటని ప్రజలు వాపోతున్నారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల అభివృద్ధికి పెద్ద పీట వేసిన మన ప్రజా పాలన ప్రభుత్వం

- యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన రాష్ట్ర రెండో బడ్జెట్
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 19(ప్రతినిధి ఎర్రమను బాలరాజు ) సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి అసెంబ్లీలో బుధవారం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి తగిన మేరకు కేటాయింపులు చేయడం వనపర్తి ప్రజల తరఫునుండి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబింబిస్తుంది.ఒక వైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమాన్ని సమతుల్యత చేస్తూ రాష్ట్ర బడ్జెట్ దిశానిర్ధేశం చేసేలా ఉంది.రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉంది.యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్‌ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రసంసానీయం.సవాళ్ళపై స్వారీ చేస్తూనే రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుంది.అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకి. శాసనమండలిలో ప్రవేశపెట్టిన -ముఖ్యమంత్రికి మంత్రి శ్రీధర్ బాబుకి ప్రత్యేక అభినందనలు ఎమ్మెల్యే తెలిపారు.

నగరనిజం

20 గురువారం,మార్చి,2025

# ఘనంగా శ్రీ జ్ఞానగిరి లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవం







అబ్దుల్లాపూర్ మెట్ /నగర నిజం : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాచారం గ్రామంలోని శ్రీ జ్ఞానగిరి లక్ష్మీ నరసింహస్వామి 13వ వార్షిక కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, వేద పారాయణాలు, భజనలు ఆలయ పరిసరాలను భక్తిమయంగా మారేశాయి. కల్యాణోత్సవ సమయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. **దేవాలయ కమిటీ చైర్మన్ మోర నర్సింగరావు ముదిరాజ్ ,ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ....** ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని భక్తుల నమ్మకం ప్రకారం, ఈ కల్యాణోత్సవంలో పాల్గొంటే విశేష ఫలితాలు లభిస్తాయని, కోరికలు తీరుతాయని భావిస్తారు.దేవాలయ కమిటీ చైర్మన్ మోర నర్సింగరావు ముదిరాజ్ ,ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మహోత్సవానికి రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు హాజరై స్వామివారి ఆశీర్వాదం పొందారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బింగి దేవాదాస్ గౌడ్, వైస్ ఎంపీపీ కొలను శ్రీధర్ రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ్ మల్లేష్ తదితరులు హాజరై ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి స్వామివారి ఆశీస్సులు స్ఫూర్తిగా మారాలని ఆకాంక్షించారు. కోరిన కోరికలు తీర్చే లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. ఈ వేడుకల్లో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు పసుమవుల మాజీ సర్పంచ్ కొత్త జైపాల్ రెడ్డి,కౌన్సిలర్లు గ్యారాల శ్రీనివాస్ గౌడ్, జోర్క గీతా శ్రీరాములు, పసుల రాజేందర్, తుర్క యంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ హరిత ధనరాజ్ గౌడ్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, బ్యాంక్ డైరెక్టర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యాల రాజశేఖర్ రావు,ఆలయ కమిటీ వైస్ చైర్మన్ ఐలగోని రవీందర్ యాదవ్, సెక్రటరీ మహేశ్వరం చిన్న వెంకటేష్ గౌడ్, జాయింట్ సెక్రటరీ మహేశ్వరం పెద్ద శ్రీకాంత్ గౌడ్, ట్రెజరర్ మోర విజయ్ కుమార్ ముదిరాజ్, దేవాదాయ కమిటీ సలహాదారులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తిభావంతో స్వామివారిని దర్శించుకున్నారు.



# రథోత్సవము ఊరేగింపులో పాల్గొన్న చిలుక మధుర ఉపేందర్ రెడ్డి

- ఘనంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో రథోత్సవం



ఆర్కె పురం/ నగర నిజం : మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కె పురం డివిజన్ పరిధిలోని శ్రీ రామకృష్ణ పురం కాలనీలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవం-ఊరేగింపు వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి పాల్గొని భక్తులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై భజనలు, కీర్తనలు నిర్వహిస్తూ భక్తి శ్రద్ధలతో రథోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. దేవాలయ దేవాదాయశాఖ అధికారిణి ఉమారాణి, జగిని రమేష్, తలాటి రమేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్, సాయి కుమార్, రాజు శ్రీ వాత్సవ్, లింగ స్వామి, మంచుకొండ శ్రీనివాస్, ప్రశాంత్, శ్యామ్ సుందర్, విజయ్ భారత్, హరీష్ కుమార్, భగత్, మల్లేష్, ఉమా మహేశ్వరి, విజయ లక్ష్మీ, నీలిమ, రాధ, విద్యా రెడ్డి, జయంతి, శోభ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు దేవాలయ నిర్వాహకులు ప్రత్యేక సేవలు అందించి మహా ప్రసాద వితరణ నిర్వహించారు.

# నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలపై వనపర్తి నియోజకవర్గ సుడిగాలి పర్యటన

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 20 ప్రతినిధి (ఎర్రమను బాలరాజు) నేడు గురువారం నియోజకవర్గ లో ఎమ్మెల్యే పర్యటన ఈ విధంగా ఉండును గాక ఉన్నటువంటి కార్యక్రమం గ్రామాలలో విజయవంతం చేయడానికి ముందు రావాలని ఆయన కోరారు ముందుగా 1. ఉదయం 8 గంటలకు వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించనున్నారు 2. ఉదయం 11 గంటలకు ఎం వై ఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించే పుట్టినరోజు వేడుకకు హాజరవుతారు 3. మధ్యాహ్నం 2 గంటలకు బండ రవి పాకులలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేయనున్నారు 4. 3 గంటలకు బండరావి పాకులలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభిస్తారు 5. మధ్యాహ్నం 3: 30 గంటలకు కొంకలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభిస్తారు
6. 4 గంటలకు కొంకలపల్లి లోని ఆర్ అండ్ ఆర్ నిర్వాసితులకు ఇండ్ల పట్టాల పంపిణీ 7. సాయంత్రం 5 గంటలకు చెన్నారం గ్రామంలో నిర్వహించే ఈదమ్మ జాతరలో పాల్గొంటారు

# త్యాగరాజస్వామి 5వ ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త



నాగోల్ / నగర నిజం : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బండ్లగూడ నాగోల్‌లో త్యాగరాజనగర్ వేదికగా శ్రీ త్యాగరాజ స్వామి ఉత్సవ కమిటీ, వాద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి 5వ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కర్ణాటక సంగీత త్రిమూర్తులైన త్యాగరాజ, ముత్తుస్వామి దీక్షితార్, శ్యామ శాస్త్రిలలో త్యాగరాజస్వామి ఒకరు. ఆయన సంగీత ప్రపంచానికి అందించిన సేవలు అమోఘం,"అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ లెవల్ సంగీత విద్వాంసులు అమరవాయి పరమేశ్, వడ్డేమాను వెంకటేశ్వర్లు, వుండవల్లి సురేందర్, కృష్ణాపురం పామినేటి తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి, ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించండి డీఈవో రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా ( నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)జిల్లాలో 10వ తరగతి చదివే విద్యార్థులు తమ సందేహాల నివృత్తి కోసం టోల్ ఫ్రీ నెంబర్లను 9440648324, 9885017701 లను సంప్రదించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ సూపరింటెండెంట్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా డిఇఓ రమేష్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా మార్చి 21వ తేదీ నుంచి 2వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా జిల్లాలో జరిగే పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అధికారులకు సూచించారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 9 గంటలకు అరగంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని డిఇఓ సూచించారు.పదవ తరగతి విద్యార్థులకు ఐదు నిమిషాల వరకు ఆలస్యం మాత్రమే అనుమతి ఉంటుందని ఆ తర్వాత వచ్చే విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉండదని డిఇఓ సందర్భంగా స్పష్టం చేశారు. పదో తరగతి పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి, ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు. పరీక్షల షెడ్యూల్ ప్రకారం

మార్చి 21వ తేదీన మొదటి భాష, మార్చి 22వ తేదీ న రెండవ భాష,
మార్చి 24వ తేదిన ఇంగ్లీష్,
మార్చి 26వ తేదీన గణితం,
మార్చి 28వ తేదిన ఫిజిక్స్,
మార్చి 29వ తేదీన బయాలజీ,
ఏప్రిల్ 2వ తేదీన సోషల్ స్టడీస్ పరీక్షలు జరగనున్నాయని, అందుకు అనుగుణంగా విద్యార్థులు సమయపాలన పాటించి, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాసే క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా ఏదైనా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని, విద్యార్థులు నేరుగా వెబ్సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావాలని, ప్రవేట్ పాఠశాలల యజమాన్యం పదవ తరగతి విద్యార్థుల హాల్ టికెట్ విషయంలో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# యూఏఈలో ఉద్యోగాలకు ఎన్రోల్మెంట్ డ్రైవ్

జగిత్యాల టౌన్ /నగర నిజం : యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) లో ఉద్యోగ ఖాళీల భర్తీ కోసం ఈనెల 20న ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగనుంది. ఈ అవకాశానికి ఐటీఐ అర్హత కలిగిన అభ్యర్థులు హాజరయ్యేందుకు అవకాశం ఉంది. ఎన్రోల్మెంట్ డ్రైవ్ ఈనెల 20న గురువారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సమీకృత జిల్లా కార్యాలయంలోని ఎంప్లాయిమెంట్ ఆఫీసులో నిర్వహించనున్నారు. ఇంకా వివరాలకు రఘు (9440051452), (9440049861) నంబర్లను సంప్రదించాలని సూచించారు.


# కుంట్లూరులో హైడ్రా, రెవెన్యూ శాఖ సర్వే














రంగారెడ్డి జిల్లా / నగర నిజం : రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు గ్రామం సర్వే నెంబర్ 24లో సుమారు 100 కోట్లు విలువ చేసే రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హైడ్రా, రెవెన్యూ అధికారులు కుంట్లూరులో పరిశీలించారు. ఈ భూమి కబ్జాకు గురైందని గుర్తించిన అధికారులు, అక్కడ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు విజయ శేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు కళ్లెం వెంకటరెడ్డి కుటుంబం ప్రభుత్వ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. కబ్జా చేసిన భూమిలో కొంతభాగాన్ని 59 జీవో ద్వారా రెగ్యులరైజ్ చేసుకున్నారని, మిగతా భూమిని కాపాడేందుకు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. హైడ్రా, రెవెన్యూ అధికారులు నిర్వహించిన సర్వే నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. కోట్లాది విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, కబ్జాదారులపై కఠిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తూళ్ళ దేవేందర్ గౌడ్ జన్మదిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ నాయకుల శుభాకాంక్షలు



రంగారెడ్డి / నగర నిజం : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హెూం మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యుడు తూళ్ళ దేవేందర్ గౌడ్ 73వ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ రంగారెడ్డి జిల్లా నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బోసుపల్లి ప్రతాప్ ఆధ్వర్యంలో నేతలు దేవేందర్ గౌడ్ నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, బీజేపీ జిల్లా నాయకుడు లక్ష్మణ్ ముదిరాజ్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ నాయకుడు తూళ్ళ నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాల కోసం హిమనదాలను సంరక్షించాలి

**• (ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా - మార్చి 22, 2025)**

హైదరాబాద్ / నగర నిజం : హిమనదాలు భూగ్రహంలోని స్వచ్ఛమైన నీటి నిల్వలు. ముఖ్యంగా హిమాలయాల్లో ఏర్పడిన ఈ మంచు పర్వతాలు మానవజాతికి ప్రాణాధారమైన నీటి మూలాలు. అయితే, విపరీతంగా పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ వల్ల ఈ హిమనదాలు కరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో, ఐక్యరాజ్యసమితి ప్రపంచ జల దినోత్సవం 2025 థీమ్‌ను "గ్లేషియర్ ప్రిజర్వేషన్" (హిమనదాల సంరక్షణ)గా ప్రకటించింది. హిమపర్వతాలను కాపాడుకోవడం ద్వారా మానవజాతి భవిష్యత్తును రక్షించుకోవచ్చని ఇది స్పష్టం చేస్తోంది.

**• హిమనదాల ప్రాముఖ్యత ఏమిటి? వాటిని ఎందుకు రక్షించాలి?**

హిమనదాలు అనేక శతాబ్దాలుగా మంచు పేరుకుపోవడం, ఆకర్షణశక్తి ప్రభావంతో ఏర్పడిన భారీ మంచు కణాల సముదాయాలు. ప్రపంచంలో అతి పెద్ద హిమనదాలు గ్రీన్‌లాండ్, అంటార్కిటికాలో ఉన్నప్పటికీ, భారతదేశంలో సియాచిన్, గంగోత్రి వంటి గ్లేషియర్లు కీలకమైన నీటి మూలాలుగా ఉన్నాయి. ఈ మంచు శిఖరాలను కాపాడుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు తాగునీటి సమస్య రాకుండా చేయవచ్చు. అయితే, పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా హిమనదాలు వేగంగా కరుగుతున్నాయి. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం, 2100 నాటికి ప్రపంచంలోని హిమనదాల రెండు మూడొంతులు కరుగిపోయే ప్రమాదం ఉంది. దీని వల్ల సముద్ర మట్టం పెరిగి భారీ ప్రళయాలకు దారితీసే అవకాశం ఉంది. అంతేకాకుండా, నీటి పారుదల, తాగునీటి లభ్యత, పర్యావరణ సమతుల్యతపై కూడా దీని ప్రభావం పడుతుంది.

**• ప్రపంచ జల దినోత్సవం నీటి పరిరక్షణ ప్రాముఖ్యత**

ప్రతి ఏడాది మార్చి 22న ఐక్యరాజ్యసమితి ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. 2030 నాటికి "సుస్థిర అభివృద్ధి లక్ష్యం – 6" ప్రకారం అందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకుంది. నీరు మానవజాతికి కీలకమైన మూలం. మన శరీరంలోని 70% భాగం నీటితోనే నిండి ఉంటుంది. మనం ఆహారం లేకుండా కొన్ని రోజులు జీవించగలిగినా, నీరు లేకుండా జీవించలేం. తాగునీటి సరఫరా కాకుండా, వ్యవసాయం, పారిశ్రామిక అవసరాలు, విద్యుత్ ఉత్పత్తి, పర్యావరణ సమతుల్యతకు కూడా నీరు ఎంతో అవసరం. 1992లో రియో డి జనీరోలో నిర్వహించిన ఐక్యరాజ్యసమితి పర్యావరణాభివృద్ధి సమావేశంలో నీటి సంక్షోభంపై చర్చించడంతో ప్రపంచ జల దినోత్సవం ప్రాముఖ్యత పెరిగింది.

**• నీటి సంక్షోభం ప్రపంచవ్యాప్తంగా పరిస్థితి**

ప్రపంచంలోని అనేక దేశాలు నీటి కొరతతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయి. ఉదాహరణగా: దక్షిణాఫ్రికా – కేప్‌టౌన్: ప్రతి కుటుంబానికి కేవలం 5 లీటర్ల నీటి పరిమితి విధించారు. భారతదేశం – చెన్నై: రెండు సంవత్సరాల క్రితం తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంది. బెంగళూరు: గతేడాది నీటి కొరత సమస్యను ఎదుర్కొంది. మహారాష్ట్ర – లాతూర్: నీటిని రైళ్ల ద్వారా సరఫరా చేశారు. రాజస్థాన్, గుజరాత్, బీహార్: ఇవి ఎప్పటికీ నీటి కొరతను ఎదుర్కొంటున్న రాష్ట్రాలు.

**• హైదరాబాద్ నీటి వనరుల వినియోగం సమస్యలు**

హైదరాబాద్‌లో కృష్ణా, గోదావరి వంటి ప్రధాన నదులు, గండిపేట, హిమాయత్ సాగర్ వంటి జలాశయాలు ఉన్నాయి. కొత్తగా మల్లన్నసాగర్, కొండ పోచ్చమ్మ ప్రాజెక్టులు నీటి లభ్యతను మెరుగుపరిచాయి. అయితే, నగరంలో నీటి వృథా పెరుగుతోంది. నివేదికల ప్రకారం, హైదరాబాద్‌లో వృథా అయ్యే తాగునీటితో వరంగల్, కరీంనగర్ నగరాల అవసరాలు తీర్చవచ్చు.

**• అదనపు నీటి వృథా కారణాలు:**

కార్లు, ఇంటి ప్రాంగణాలను అధిక నీటితో శుభ్రం చేయడం
లీకేజీల వల్ల వేలాది లీటర్ల నీరు వృథా కావడం
పబ్లిక్ ట్యాప్స్ నుంచి నిర్లక్ష్యంగా నీటిని వృథా చేయడం

**• నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

గ్లేషియర్ల కరుగుదల నియంత్రించేందుకు వాతావరణ మార్పులపై చర్యలు తీసుకోవాలి.

నీటి వృథాను తగ్గించేందుకు పునర్వినియోగం, నీటిని సరైన విధంగా నిల్వ చేసుకోవడం అనుసరించాలి.

పర్యావరణ హితమైన చర్యలు చేపట్టి, నీటి వనరులను పరిరక్షించాలి.

నీరు బ్యాంక్ అకౌంట్‌లో ఉన్న డబ్బు లాంటిది దాన్ని ఆదా చేస్తేనే భవిష్యత్‌లో వినియోగించుకోవచ్చు. కాబట్టి, మనమంతా కలిసి నీటి భద్రతను కాపాడుకోవాలి, హిమనదాలను సంరక్షించాలి.

# రాహుల్ గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని వర్గాలకు న్యాయమైన బడ్జెట్ ప్రవేశపెట్టిన మన ప్రజా పాలన ప్రభుత్వం



మహబూబ్ నగర్ ,ఎమ్మెల్యే జి మధుసూదన్ (జి ఎం ఆర్)మహబూబ్నగర్ జిల్లా: నగర నిజం మార్చి 19 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు)తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బుధవారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జి ఎం ఆర్) , ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలు నెరవేరుస్తూ వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు అన్ని రంగాలకు పెద్ద పీట వేసిన బడ్జెట్.ఎన్నికల హామీలు నెరవేరుస్తూ అన్ని పథకాలకు బడ్జెట్ కేటాయింపులు.అంకెల గారడీ లా కాకుండా వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్.బిఆర్ఎస్ అవాస్తవలను తిప్పి కొట్టే బడ్జెట్.గ్యారంటీలకు...రైతు భరోసాకు ?18,000 వేల కోట్లు, ఉచిత కరెంటుకు ?2,080 కోట్లు, చేయూతకు14861 వేల కోట్లు, సన్న వడ్లకు బోనస్ కు ?1,800 కోట్లు, ఇందిరమ్మ ఇండ్లకు 12,571 వేల కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కి 1143 కోట్లు, ఫ్రీ బస్సు ?4,305 వేల కోట్లు, 500కే గ్యాస్ సిలిండర్ పథకానికి ?723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ?600 కోట్లు, రాజీవ్ యువ వికాసం కు 7000 వేల కోట్లు.ఎస్సి సంక్షేమం: రూ.40,232 కోట్లుపంచాయతీరాజ్ శాఖ: రూ.31,605 కోట్లువ్యవసాయ శాఖ : రూ.24,439 కోట్లునీటి పారుదల శాఖ: రూ.23,373 కోట్లువిద్యారంగం: రూ.23,108 కోట్లువిద్యుత్ రంగం: రూ.21,221 కోట్లుఎస్‌టి సంక్షేమం: రూ.17,169 కోట్లువైద్య రంగం: రూ.12,393 కోట్లుబిసి సంక్షేమం: రూ.11,405 కోట్లురహదారుల, భవనాల శాఖ: రూ.5,907 కోట్లుమైనార్టీ సంక్షేమం: రూ.3,591 కోట్లుమహిళా శిశు సంక్షేమ శాఖ: రూ.2,862 కోట్ల కేటాయింపులు చేసి అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రజా ప్రభుత్వం.అన్ని రంగాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ, హామీలు నెరవేర్చాలా బడ్జెట్ రూపొందించిన గౌరవ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గార్లకు ధన్యవాదాలు.ప్రత్యేకంగా కురుమూర్తి స్వామి అభివృద్ధి పనులకు 110 కోట్ల కేటాయింపులు చేసినందుకు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు.దేశ చరిత్రలో కులగణన సర్వే చేసి.. ఎక్కడా ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా (బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ) రెండు బిల్లులను అసెంబ్లీలో ఆమోదింపజేసిన డైనమిక్ ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , మహబూబ్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మిథున్ రెడ్డి , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెనహర్ , కురుమూర్తి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి , ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాముల యాదవ్ , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆవేజ్ , దేవరకద్రం దేవరకద్ర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పర్ పల్లి వద్ద ఫైర్ ఇంజన్ బీభత్సం

**• అదుపుతప్పి స్కూటీ ఢీ కొట్టిన ఫైర్ ఇంజన్**

**• లేడీ డాక్టర్ మృతి, మరొకరికి తీవ్ర గాయాలు**

**• మృతురాలు డాక్టర్ సోహా పాతిమాగా గుర్తించిన పోలీసులు**



ప్రమాదానికి ముందు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న లేడీ డాక్టర్లు



రాజేంద్రనగర్, మార్చి 19(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని ఉప్పరపల్లి వద్ద ఓ అగ్నిమాపక వాహనం బీభత్సం సృష్టించింది. అదుపుతప్పిన వేగంతో దూసుకొచ్చిన అగ్నిమాపక వాహనం... ముందుగా వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీపై వెళ్తున్న లేడీ డాక్టర్ సోహ ఫాతిమా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా... స్కూటీపై వెళ్తున్న మరో లేడీ డాక్టర్ కు తీవ్ర గాయాలయ్యాయి. కలకలం రేపిన ఈ ఘటన రాజేంద్రనగర్ పరిధిలోని ఉప్పరపల్లి సామ భూపాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ ఎదురుగా బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.... రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన ఇద్దరు లేడీ డాక్టర్లు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ మేరకు బుధవారం నాడు డ్యూటీ నిమిత్తం ఇద్దరు మహిళా డాక్టర్లు ... తమ స్కూటీ (టీఎస్ 12, ఈహెచ్ 9225) పై ఉప్పరపల్లి మీదుగా బయలుదేరారు. అయితే అదే సమయంలో వెనకాల వస్తున్న ఫైర్ ఇంజన్ వాహనం అదుపుతప్పి ముందుగా వెళుతున్న స్కూటీని ఢీ కొట్టి బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో స్కూటీపై వెళ్తున్న డాక్టర్ సోహ ఫాతిమా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా అదే స్కూటీపై ప్రయాణిస్తున్న మరో లేడీ డాక్టర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో రాజేంద్రనగర్ మెహిదీపట్నం రూట్ లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన రాజేంద్రనగర్ పోలీసులు... మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మాని ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో లేడీ డాక్టర్ ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి ఫైర్ ఇంజన్ డ్రైవర్ నిర్లక్ష్యమే కారణంగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు ఫైర్ ఇంజన్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు... అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నార్సింగి వద్ద ఆటో బీభత్సం

**• అదుపుతప్పి ట్రాఫిక్ కానిస్టేబుల్ ను ఢీకొట్టిన ఆటో**

**• ట్రాఫిక్ కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు**

**• ఆటో డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన నార్సింగి పోలీసులు.**



రాజేంద్రనగర్, మార్చి 19(నగరనిజం ప్రతినిధి):నార్సింగి పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డులో ఓ ఆటో బీభత్సం సృష్టించింది. మితిమీరిన వేగంతో దూసుకొచ్చిన ఆటో ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ కాలు విరిగి తీవ్ర గాయాల పాలయ్యాడు. మరోవైపు ప్రమాదానికి కారకుడైన ఆటో డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. నార్సింగి పోలీసుల కథనం ప్రకారం... రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి పరిధిలో నివాసముండే ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ బుధవారం నాడు డ్యూటీ నిమిత్తం బైక్ పై నార్సింగి నుండి గచ్చిబౌలికి బయలుదేరాడు. అయితే అదే సమయంలో అదుపుతప్పిన వేగంతో వెనకాలే దూసుకొచ్చిన ఓ ఆటో అదుపుతప్పి ట్రాఫిక్ కానిస్టేబుల్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ కాలు విరిగి తీవ్ర గాయాల పాలయ్యాడు. ప్రమాదానికి కారకుడైన ఆటో డ్రైవర్ తప్పించుకొని పారిపోయేందుకు ప్రయత్నించగా స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్ ను పోలీస్ హుటాహుటిన హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ప్రమాదానికి కారకుడైన ఆటో డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్సీ ఎస్టీ బీసీల బిల్లులు అసెంబ్లీలో ఏకగ్రీవ చేసి అన్ని వర్గాలకు న్యాయం చేసినందుకు

**• సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన కేటిదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.**



గద్వాల జిల్లా: నగర నిజం మార్చి 19 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు )గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నందు జెడ్పి మాజ చైర్ పర్సన్,గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరితమ్మ ఆదేశానుసారం అసెంబ్లీ సమావేశం నందు తెలంగాణ రాష్ట్రంలోని బిసి,ఎస్సీ బిల్లులకు ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి గారికి క్యాబినెట్ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ కేటిదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి పాలాభిషేకం నిర్వహించారు.. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో శతాబ్దాల నుంచి ఎదురుచూస్తున్న బిసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదం తెలిపి రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి రెండు బిల్లులను అసెంబ్లీలో ఆమోదం తెలిపి పార్లమెంటుకు రాష్ట్ర ప్రభుత్వం పంపించే బిల్లును కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లును,ఎస్సీ వర్గీకరణ ఆమోదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపాలెం ఆనంద్ గౌడ్,ఉమిత్యాల తాయన్న,గుంతబాయి శ్రీను,సుల్తాన్‌పూరం రాజు,యర్సన్ దొడ్డి గోవింద్,రాఘవేంద్ర, సురేష్, తిరుపతి,వెంకటేశ్వర రెడ్డి, కంబయ్య,రామన్ గౌడ్,గోవింద్ రెడ్డి, కొండాపురం నరేష్,కర్రెప్ప,వీరేష్,మైబూ,వీరేష్ తదితరులు ఉన్నారు..

# నేడు గద్వాల నియోజకవర్గంలో మహనీయులకు ఘనంగా నివాళులు

**• మన ముఖ్యమంత్రి కి పాలభిషేకాలు కార్యక్రమాలు విజయవంతం చేయాలని**

**• జడ్పీ మాజీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరితమ్మ**



గద్వాల జిల్లా: నగర నిజం మార్చి 19( ప్రతినిధి ఎర్రమన్ బాలరాజు)తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు మరియు బీసీ లకు 42% రిజర్వేషన్ల అమలు బిల్లులకు మంత్రివర్గ బుధవారం నాడు ఆమోదం తెలిపిన సందర్భంగా నేడు గురువారం నాడు ఉదయం 9:00 గంటలకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో జ్యోతిరావు పూలే, రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ గార్ల విగ్రహాలకు పూల మాల వేసి పాలాభిషేకం చేయడం జరుగుతుంది. అదే విధంగా సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు. రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతులమీదుగా నిర్వహించడం జరుగుతుంది..కావున కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయాన్నికి ఉదయం 8:30 గంటలకి చేరుకోగలరు.కావున కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ, తాలుకా,మండల, గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ ఆయా స్థాయిల అనుబంధ సంఘాల నాయకులు హాజరై జయప్రదం చేయగలరని మనవి..ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు గమనిక.ఇట్టి కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు హాజరై కవరేజి చేయగలరని మనవి.

# మల్లు స్వరాజ్యం జీవితం స్పూర్తిదాయకం

- కురుమిద్ద సీపీఐ(ఎం) నాయకులు మద్ది సురేష్
- స్వరాజ్యం ఆశయ సాధనకు కృషి చేయాలి
- ఘనంగా మల్లు స్వరాజ్యం 3 వ వర్ధంతి



ఇబ్రహీంపట్నం, మార్చి 19 ( నగరనిజం ) : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం స్పూర్తిదాయకమని సీపీఐ(ఎం) నాయకులు మద్ది సురేష్ అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మద్ది సురేష్ మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలుగా నేటి యువతరానికి ఆదర్శ ప్రాయురాలు అన్నారు. చిన్న వయసులోనే ఎర్రజెండాను బట్టి గెరిల్ల శిక్షణ తీసుకొని సాయుధ పోరాటంలో రజాకార్ల గడగడలాడించిన ధీర వనిత అని గుర్తు చేశారు. భూమి కోసం బుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటంలో ముందు భాగాన నిలిచి ఎన్నో గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు నిర్మించిన తల్లి స్వరాజ్యం అని అన్నారు. శత్రువుల కళ్ళుగప్పి ఉద్యమాన్ని ముందుకు నడిపిన వ్యూహకర్త సొంతంగా పాటలల్లి మహిళలను ఉద్యమాల వైపు మళ్లించిన చైతన్య దీప్తి అని, మహిళా సంఘం నేతగా ప్రజాప్రతినిధిగా నిత్యం ప్రజలతో మమేకమై ఉద్యమాలకు జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి మల్లు స్వరాజ్యం అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ పోరాటాలలో నిరంతరం ప్రజల పక్షాన ఆదర్శంగా నిలిచారు అని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేటి యువతీ యువకులకు ఉద్యమాలకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మల్లు స్వరాజ్యం ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. సాయుధ పోరాటం ఫలితంగా తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచితే నేడు ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు దార దత్తం చేస్తుందన్నారు. మల్లు స్వరాజ్యం పోరాటస్పూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జోసెఫ్, దండే మల్లేశ్, సీపీఐ(ఎం) నాయకులు గోవర్ధన్, నాయకులు జాన్, పవన్, కిరణ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలిలో ఉద్యమకారుల అంశంపై గళం విప్పాలి

- ఎమ్మెల్సీ కవితకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వినతి



ఇబ్రహీంపట్నం, మార్చి 19 ( నగరనిజం ) : శాసనమండలిలో ఉద్యమకారుల అంశంపై గళం విప్పాలని ఉద్యమకారుల ఫోరం కోరింది. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లూరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్సీ కవితను తమ యొక్క నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశం తెలంగాణ ఉద్యమకారులకి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, తదితర హామీలు మంజూరు చేస్తామని చెప్పి నేటి వరకు అమలు చేయడం లేదని అన్నారు. కావున ప్రస్తుతం జరుగుతున్న శాసనమండలి సమావేశాల్లో ఉద్యమకారుల హామీల అంశాలను ప్రస్తావించాలని కోరారు. ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసేలా గొంతు విప్పాలని కోరారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఉద్యమకారులకు అండగా నిలవాలన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ కవిత తెలంగాణ ఉద్యమకారుల అంశంపై శాసనమండలిలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఉద్యమకారులకు అండగా నిలుస్తామని చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకి రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, శ్యామల, జగన్, బాబులాల్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర వృత్తిదారుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి

- వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఘ్నేష్



ఇబ్రహీంపట్నం, మార్చి 19 ( నగరనిజం ) : వడ్డెర వృత్తిదారుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... వడ్డెర వృత్తిదారులకు క్వారీలపై, గుట్టలపై పూర్తి హక్కులు ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. ప్రమాదలలో అనేక మంది వడ్డెర వృత్తిదారులు కాళ్లు, చేతులు విరిగి వికలాంగులుగా జీవితం గడుపుతున్నారని అన్నారు. సుమారుగా 8 లక్షల కుటుంబాలు వడ్డెర వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తి జీవనాధారంగా బ్రతికే కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కావున సంక్షేమానికి మరింత బడ్జెట్ పెంచి ఈ కేటాయింపులను సవరణ చేసి రూ:1000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 4000 వడ్డెర సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఉన్నాయని, వాటన్నిటికీ రుణాలు ఇవ్వాలని తెలిపారు. వడ్డెర వృత్తిదారులు సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకోవడానికి అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కాదని చెప్పారు. మారిన వృత్తి పరిస్థితిలో వృత్తిలో వచ్చిన అధునాతన మార్పుల్ని వృత్తి శిక్షణ- ఉపాధి కల్పన ఆధునిక యాంత్రికరణ యాంత్రాల కోరకు ప్రభుత్వం రూ:10 లక్షల వరకు వృత్తిదారులకు ఇచ్చే విధంగా బడ్జెట్ ని పెంచాలని డిమాండ్ చేశారు. వృత్తి పనిలో వృద్ధులు అయిన వాళ్లకి ప్రత్యేక పెన్షన్ స్కీం ఏర్పాటు చేయాలని, సామాజిక దాడులు దౌర్జన్యాలు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం అసెంబ్లీ సమావేశాల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# పరీక్షల వేళ భయాందోళన వద్దు : బజారు భిక్షపతి



ఇబ్రహీంపట్నం, మార్చి 19 ( నగరనిజం ) : మార్చి 21 టెన్త్ క్లాస్ వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు భయాందోళనకు గురి కావద్దని బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజార్ బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఈనెల 21 నుంచి టెన్త్ క్లాస్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఎస్ఎస్ సీ బోర్డు నియమాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. సమయాన్ని పాటిస్తూ విద్యార్థులు 30 నిమిషాల ముందే పరీక్షా కేంద్రానికి వెళ్లాలని సూచించారు. పరీక్షల వేళ భయాన్ని వీడాలని కోరారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని కోరారు. భయాన్ని వీడితేనే విజయాన్ని అందుకుంటామన్నారు. అదేవిధంగా ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు గానీ ఉపాధ్యాయులకు గాని టోల్ ఫ్రీ నెంబర్ గాని సంప్రదించాలని ఆయన సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ముందుగా ఆయన ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలి


- అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచన




ఇబ్రహీంపట్నం, మార్చి 19 ( నగరనిజం ) :రంగారెడ్డి జిల్లాలో చిన్న వ్యాపారులు, మధ్యతరహా పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున వాటిని ప్రోత్సహించేందుకుగాను సూక్ష్మ చిన్న మరియు మధ్యతరహా సంస్థలు ( ఎంఎస్ఎంఈ) ద్వారా అధికంగా రుణాలను అందించాలని వివిధ బ్యాంక్ అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, వచ్చే రానున్న సీజన్ లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని తెలిపారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని, క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని అన్నారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. అదే విధంగా ఎస్ఎచ్జీ గ్రూపుల యునిట్ల గ్రౌండింగులో జాప్యం జరుగుతుందని తెలుపగ, దానిపై కలెక్టర్ స్పందిస్తూ వెంటనే పనులు వేగవంతం చేయాలని సూచించారు. విద్యారుణాలు, గృహనిర్మాణాల రుణాలు తక్కువగా ఇచ్చిన బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. మెప్మా ద్వారా స్వయం ఉపాధి కల్పించే పథకాలను, బ్యాంక్ లింకేజీ రుణాలను కూడా త్వరితగతిన గ్రౌండ్ అయ్యే విధంగా చూడాలని బ్యాంకర్లకు తెలిపారు. తదుపరి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ ఆర్బీఐ గైడ్ లైన్స్ ఆధారంగా అన్నీ బ్యాంకులు తమ పరిధిలో పంట రుణాలను అధికంగా ఇవ్వడంతోపాటు మనీ లెండర్ల వద్ద రైతులు రుణాలు తీసుకున్నట్లయితే వారికి బ్యాంక్ రుణాలు అందించి మనీ లెండర్ల నుండి వారిని కాపాడాలని తెలిపారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ కుసుమ, నాబార్డు ఏజీఎం, వ్యవసాయ శాఖ అధికారి నర్సింహా రావు, జిల్లా పరిశ్రమల మేనేజర్ శ్రీలత, మెప్మా పీ.డీ మల్లీశ్వరి, వివిధ బ్యాంకర్లు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజ్వేషన్ ఆమోదం హర్షణీయం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొట్టంల శ్రీశైలం



ఇబ్రహీంపట్నం, మార్చి 19 ( నగరనిజం ) : అసెంబ్లీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు శాసనసభలో ఆమోదం పొందడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టంల శ్రీశైలం అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగనన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ఆమోదం పొందడం అభినందనీయమని అన్నారు. అలాగే దేశంలోని సంపద వనరులు పేద వర్గాలకు వారి జనాభా ప్రకారం వాట దక్కేల చూడాలన్న రాహుల్ గాంధీ ఆలోచనలతో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. బీసీ బిల్లు శాసనసభలో ఆమోదం పొందడం కోసం కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి వర్యులకు, ఎమ్మెల్యేలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ' ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదగాలి '

- తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మంగమ్మ
- తుర్కయంజాల్ లో అరుణ్ ఐస్ క్రీమ్ స్టోర్ ప్రారంభం





ఇబ్రహీంపట్నం, మార్చి 19 ( నగరనిజం ) : ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదగాలని, స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ అన్నారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఎల్. శ్రీనివాస్ స్వయం ఉపాధి కోసం నూతనంగా ఏర్పాటు చేసిన అరుణ్ ఐస్ క్రీమ్ స్టోర్ ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తకుర్మ మంగమ్మ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధితో వివిధ వ్యాపార రంగాలలో రాణించి, యువతకు ఉపాధి కల్పించే విధంగా ముందుకు సాగాలని వ్యాపార నిర్వాహకులకు సూచించారు. వ్యాపార రంగంలో రాణించేందుకు శ్రమించాలని, దానితో ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి ఉపాధి చూపించిన వారవుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్ధంగా ఎదిగి తమ ఆర్థిక స్థిగతులను మెరుగుపరుచుకోవాలని అన్నారు. ఈ ప్రాంతంలో అరుణ్ ఐస్ క్రీమ్ స్టోర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. వినియోగదారులకు నాణ్యమైన ఐస్ క్రీమ్ ను అందించాలని, తద్వారా వినియోగదారుల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. నాణ్యమైన ప్రోడక్టును సరళమైన ధరలకు అందించి ప్రజల మొప్పు పొందాలని సూచించారు. వ్యాపారం మంచి లాభాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఐస్ క్రీమ్ స్టోర్ నిర్వాహకులు శ్రీనివాస్ ను ఆమె అభినందించారు. అనంతరం నిర్వాహకులు కార్యక్రమంలో పాల్గొన్న వారిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, మాజీ కౌన్సిలర్ కొషిక ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు పుల్లగుర్రం విజయానంథ్ రెడ్డి, మేతరి దర్శన్, గుండా ధనరాజ్, నాయకులు బాబయ్య, చెక్క రఘు, నిర్వాహకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పట్నంలో ఘనంగా పూరి పాండా ప్రారంభోత్సవం




ఇబ్రహీంపట్నం, మార్చి 19 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఎదురుగా భూమగల్ల శ్రీకాంత్ స్వయం ఉపాధి కోసం నూతనంగా ఏర్పాటు చేసుకున్న పూరి పాండా చిరు వ్యాపారాన్ని బుధవారం ప్రారంభించారు. ప్రస్తుతం సమాజంలో నిరుద్యోగులుగా ఎంతోమంది ఉద్యోగాల కోసం ప్రయత్నం చేసి చివరకు నిరుధ్యోగులుగానే మిగిలి పోతున్నారని అన్నారు. సమాజంలో ఉద్యోగాలు రాక చాలామంది నిరాశ, నిస్పృహలతో జీవిస్తున్నారని అన్నారు. అందుకే స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలనే ఆలోచనతో చిరు వ్యాపారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. చిరు వ్యాపారంతో స్వతంత్రంగా జీవించాలనే ఆశతో పూరీ పాండాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ కాళ్లపై తాము సొంతంగా నిలబడాలని చిరు వ్యాపారాన్ని మొదలు పెట్టినట్లు పేర్కొన్నారు. ఇక్కడ స్పెషల్ ఐటంతో పానీ పూరి పాండా లభిస్తుందని తెలిపారు. మంచి నాన్యణతతో కూడిన పూరి పాండా అతి తక్కువ ధరకే అందించనున్నట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం ప్రాంత వాసులు పూరి పాండాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సొంతంగా తమ కాళ్లపై తాము నిలబడెందుకు ముందగుడు వేసిన శ్రీకాంత్ ను పలువురు ప్రశంసించారు. శ్రీకాంత్ నూతనంగా మొదలు పెట్టిన చిరు వ్యాపారం అంచెలంచెలుగా ఉన్నతంగా ఎదగాలని పలువురు ఆకాంక్షించారు. నమ్మకంతో వ్యాపారాన్ని నడపాలని కోరారు. శ్రీకాంత్ ను యువత ఆదర్శంగా తీసుకొని వివిధ రంగాలలో రాణించాలని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- పెద్ద అంబర్పేట్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఈదమ్మల బలరాం



ఇబ్రహీంపట్నం, మార్చి 19 ( నగరనిజం ) : శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఈదమ్మల బలరాం ఆకాంక్షించారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ బాచారం గ్రామంలో కొనసాగుతున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో ఆయన పాల్గొని లక్ష్మి నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈదమ్మల బలరాం మాట్లాడుతూ...శ్రీ లక్ష్మి నరసింహ స్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. మున్సిపాలిటీ ప్రజలపై శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరినట్లు తెలిపారు. ఎండాకాలం దృష్ట్యా ప్రజలకు ఏలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని కోరారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని రైతులంతా సుభిక్షంగా ఉండాలని ఆ లక్ష్మి నరసింహ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అల్లంపల్లి మహేష్, కంబాలపల్లి రవి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తెలుగు సాహిత్యంలో వడ్డేపల్లి ప్రస్థానం



భూమగళ్ళ లావణ్య...పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని 9502290121

ఇబ్రహీంపట్నం, మార్చి 19 ( నగరనిజం ) : సమాజం గాయపడినప్పుడల్లా కవిత్వాన్ని ఔషధంగా ప్రయోగించి, సామాజిక చైతన్యాన్ని కాంక్షించి సాధించిన మహాకవులు, మేధావులు ఎందరెందరో ఆధునిక తెలుగు సాహిత్యరంగంలో ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణ నేలపై ఎంతోమంది మహాకవులు, చైతన్యవంతులు పుట్టి తమ సృజనాత్మకతాశక్తితో సాహిత్యరంగాన్ని సుసంపన్నం చేశారు. మహాకవులైన దాశరథి, సి.నారాయణరెడ్డి లాంటి వారి ప్రభావంతో యువకవులు కూడా కలంపట్టి జన్మతః వారిని అనుసరిస్తూ, వారి మార్గదర్శనంతో సాహిత్యరంగంలో కొత్త ఒరవడిని దిద్దిన కవులు ఉన్నారు. వారిలో వడ్డేపల్లి కృష్ణ ఒకరు. తెలంగాణ సాహితీరంగంలో నూతన శకాన్ని స్థాపించిన వారిగా ఆయన మనకు కనిపిస్తాడు. 1994లో పిహెచ్.డిలో చేరి ఆచార్య ఎస్వీ, రామారావు పర్యవేక్షణలో తెలుగులో లలిత గీతాలు అనే అంశం మీద పరిశోధన చేసి 1998లో డాక్టరేట్ పట్టా పొందారు. అది 2000 సంవత్సరంలో తెలుగులో లలితగీతాలు పుస్తకంగా వెలువడి, ప్రామాణిక గ్రంథంగా గుర్తింపు పొందింది. వడ్డేపల్లి కృష్ణ లలితగీతాల మహాకవిగా, పరిశోధకుడిగా తెలుగునేల పైన ప్రసిద్ధులు. తన సాహిత్యకృషితో రాశిలో, వాసిలో తనకుతానై విస్తరించి, విశ్వవ్యాప్తమై ఎదిగారు. మాట వరుసకు మాత్రమే లలితగీతాల మహాకవి కానీ ఇవేగాక గేయనాటికలు, నాటకాలు, సినిమా పాటలు, నృత్యరూపకాలు, కథలు, భక్తిగీతాలు, లలితగీతాలు వంటి అనేక ప్రక్రియల్లో కృషిచేసిన రచయిత, సినిమాదర్శకులు కూడా. వడ్డేపల్లి కృష్ణ నాలుగు తరాల వారధి. మహాకవి సినారె సాహిత్య వారసత్వ సంపదలో పెన్నిది. పుట్టిపెరిగిన ప్రాంతమే కాదు, ప్రక్రియల్లోను అడుగుజాడ సినారెది. మానేరు నీరు మహిమో, మాతల్లి పాల మహిమో అంటూ వివిధ సందర్భాల్లో సాహిత్య ప్రస్థానాన్ని గుర్తు చేసుకునే వడ్డేపల్లి తన సాహితీ ప్రవేశం చిన్నతనంలోనే చేశాడు. విద్యార్థి దశలోనే అనగా 6వ తరగతి చదువుతున్న రోజుల్లోనే శ్రీ కనపర్తి లక్ష్మీనరసయ్యగారు సినారెగారి ఏకైక నాటిక సినీకవిలో (కథకుడు) తారాపతి పాత్రధారణ చేయించాడు. ఆ పాత్ర పోషణలో చిన్ననాటనే అప్పటి జిల్లా కేంద్రమైన కరీంనగర్లో (1960) పలువురి ప్రశంసలు అందుకున్నాడు. ఆనాటి నుండి అనేక రంగస్థల నాటకాలలోనేగాక దూరదర్శన్లో స్త్రీ, మిస్టర్ (సీరియల్స్) మరియు మంచు తెరలు, వెన్నెలకాపురం మొదలైన నాటికల్లో నటించాడు. గేయమనేది మాత్రాఛందోవిశేషం. వడ్డేపల్లి కృష్ణ సాహిత్యసంస్కారమంతా అతని గేయరచనలోనే కనబడుతుంది. అంతేకాదు ఆయన రచనల్లో అధిక భాగం గేయాలే. గురువులైన కనపర్తి లక్ష్మీనరసయ్య, నందగిరి అనంత రాజశర్మగార్ల ప్రోత్సాహంతో గేయఛందస్సును ఆకళింపు చేసుకొని కవితారచనను మొదలుపెట్టారు. నిరంతర సాధనతో, అధ్యయనంతో నిగ్గుతేలిన వీరి ప్రథమకవిత ఎవడెరుగును? అనే గేయం స్రవంతి మాసపత్రికలో 1968 జూన్లో ప్రచురితమైంది. అతని మనస్సునందలి ఆంతర్యమ్మెవడెరుగును ? వీడిన ప్రేమికులలోని బడబాగ్ని నెవడెరుగును ?సామాజిక స్పృహతో వడ్డేపల్లి రాసిన గేయమిది. ఇది తొలి గేయమైనా ఎంతో పరిణతి చెందినవారు రాసినట్లుగా ఉంది. ఇందులోని అభివ్యక్తి, పదప్రయోగవైచిత్రి, పైపైకి కనిపించే అందాల గురించి కాక లోలోపల ఉన్న వెతలను గురించి, కథలను గురించి ఈ గేయములో కళ్లకు కట్టినట్లు వివరించాడు. చితికిన బ్రతుకులలోపలి వెతల గూర్చి ఎవడెరుగును?' అన్న వాక్యం పాఠకుల్ని ఆలోచింపజేస్తుంది. గుండెల్ని ద్రవింపజేస్తుంది. 1969లో వీరి ప్రథమ ప్రబోధ గేయాలు కనరా నీదేశం వినరా సందేశం, వర్షించవేమేఘుమా ! మొదలైన గేయాలు ఆకాశవాణిలో ప్రసారితమయ్యాయి. 1976లో వెలుగొచ్చింది అనే నాటికను తెలంగాణ మాండలికంలో రచించి, దర్శకత్వం వహించి, కరీంనగర్ జిల్లాలో పలుమార్లు ప్రదర్శించి జిల్లా స్థాయి నాటిక పోటీలలో కూడా బహుమతులు అందుకున్నాడు. ఆయన వెలుగుమేడ (1976), గాంధీ గణాధిపత్యం (బాలల గేయనాటికలు–2015), రంగ తరంగాలు (రంగస్థల నాటికలు 2018) మొదలైన గేయనాటికలు రచించాడు. ఆయన ఆయా సందర్భాల్లో రచించిన గేయనాటికలెన్నో ఆకాశవాణి, దూరదర్శన్ కేంద్రాల్లో ప్రసారితమయ్యాయి. భక్తకవి పోతన, భాగ్యనగరం, వెలుగువెన్నెల మొదలైన నాటకాలు అముద్రితంగా ఉన్నాయి. వడ్డేపల్లి కృష్ణ అనేక సంగీత నృత్యరూపకాల్ని రచించాడు. మొదటగా పడ్డేపల్లి రూపకాలు అనే పేరుతో అనేక సంగీత నృత్యరూపకాలను సంపుటిగా వెలువరించాడు. ఇందులో స్వదేశీయం, విశ్వకళ్యాణం, వివానంది విజయం, ఆమ్రపాలి, మాతృదేవోభవ, పితృదేవోభవ, మహిళాభ్యుదయం, శ్రీకృష్ణదేవరాయలు, స్వర్ణభారతి, నృత్యభారతి, సంక్రాంతి లక్ష్మి, ఉగాది వేళ–వసంతహేల, తెలుగు తేజ, అభినయం, చండాలిక, మానవత్వం, వంటి రూపకాలు చేర్చాడు. ఎయిడ్స్ మీద కూడా వెన్నెల వెలవెల అనే పేరుతో రూపకాలు రూపొందించాడు. అలాగే పడ్డేపల్లి కృష్ణ మరొక సంగీతనృత్యరూపక సంపుటి అయిన తెలంగాణ రూపకములు–త్రివిక్రములులో ఎక్కువగా తెలంగాణ నేపథ్యానికి సంబంధించినవే కావడం విశేషం. ఇందులోని తెలంగాణ వైభవం, తెలంగాణ పుణ్యక్షేత్రాలు, తెలంగాణ తేజోమూర్తులు, గోలకొండ, రామప్ప, కాకతీయ వైభవం, తరతరాల తెలంగాణ, యాదాద్రి వైభవం మొదలైనవన్నీ తెలంగాణ వేదికవే. అందుకే ఈ సంపుటికి తెలంగాణరూపకములు అనే పేరును స్థిరపరిచాడు. ఇదే సంపుటిలో సమాజంలోని అక్రమాల్ని, సమస్యల్ని ఖండిస్తూ విక్రమంగా సంస్కరించి మహానీయులుగా నిలిచిన ముగ్గురు త్రిమూర్తులు అయిన మహాత్మాజ్యోతి బాపులే, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్, భాగ్యరెడ్డివర్మ అని సంస్కర్తల జీవితచరిత్రలని సంగీత నృత్య రూపకాలుగా మలిచి త్రివిక్రములు పేరుతో ఈ సంపుటిలో చేర్చడమైనది. మరొక సంగీత నృత్య రూపకమైన బతుకమ్మ–జయజయహే తెలంగాణ సంపుటిని కూడా వడ్డేపల్లి కృష్ణ తెలంగాణ నేపథ్యంలోనే నడిపించాడు. ఈ విధంగా సమకాలీన సమాజంలో గతచరిత్రను, సంస్కృతిని, మానవీయ సంబంధాలను ఉదాత్రీకరిస్తూ రూపొందించిన ఈ రూపకాల్ని వేదిక మీద నృత్య, గాన, సంగీత సమ్మేళనంతో చూస్తే. అవి కొన్ని వందలరెట్లు ప్రభావితం చేస్తాయి అలరిస్తాయి. చైతన్యపరుస్తాయి. కావ్యానందం కలిగిస్తాయి. ఇంత వస్తువైవిధ్య పూరితంగా రాయడం వడ్డేపల్లి కృష్ణకే చెల్లింది. వడ్డేపల్లి కృష్ణ చేసిన సాహిత్యసేవకు గాను ఎంతోమంది, ఎన్నో సంస్థలు ఆయనను బిరుదులతో గౌరవించారు. 1995లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం వారు గౌతమీ కిరీటి అనే బిరుదుతో సత్కరించారు. 1997లో కళాంజలి ఆర్ట్స్ వారు బాలసాహిత్య రత్న అనే బిరుదుతో, 2004లో అమెరికా ఆటా సంస్థవారు లలితశ్రీ అనే బిరుదుతో, 2012లో తెలంగాణ భాషా పరిరక్షణ సమితి వారు లలితగీత ప్రపూర్ణ బిరుదు. 2014లో గ్రేటర్కన్యాస్ సిటీ తెలుగు అసోసియేషన్ వారు కవనప్రజ్ఞ అనే బిరుదు. 2015లో భారత్ కల్చరల్ అకాడమీ వారు కవి శిరోమణి అనే బిరుదుతో, 2016లో హ్యూస్టన్ తెలుగు అసోసియేషన్ వారు లివింగ్ లెజెండ్ ఆఫ్ లైట్ సాంగ్స్ అనే బిరుదులతో, 2018లో వంశీ ఆర్ట్స్ థియేటర్స్ వారు కళారత్న అనే బిరుదులతో గౌరవంగా సత్కరించారు.

**భూమగళ్ళ లావణ్య...**
**పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని.**
**95022 90121**

# సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన బడ్జెట్

- **రాష్ట్ర బడ్జెట్ లో యువతకు తీరని అన్యాయం**
- **బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు బద్రీనాథ్ గుప్తా**



ఇబ్రహీంపట్నం, మార్చి 19 ( నగరనిజం ) : బడ్జెట్ కేటాయింపుల్లో సంక్షేమ రంగాన్ని పూర్తిగా విస్మరించారని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు బద్రీనాథ్ గుప్తా ఆరోపించారు. బడ్జెట్ లో యువతకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తీరును చూస్తే ఆరు గ్యారంటీల అమలుకు పంగనామాలు పెట్టేలా ఉందన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సంక్షేమం ఊసే లేదన్నారు. పెంచుతామన్న పెన్షన్లు, రైతు భరోసా, ఆరు గ్యారంటీలకు కేటాయింపులను పట్టించుకోలేదని ఘాటుగా విమర్శించారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులను పట్టించుకోలేదని ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని, నిధులు కేటాయింపులో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఎన్నికల హామీలను పూర్తిగా విస్మరించారని, ఏ ఒక్క రంగానికి కేటాయింపులు సరిగా లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారాలకు ఇస్తున్న ప్రాధాన్యత ఉద్యోగాల భర్తీకి ఇవ్వడం లేదని విమర్శించారు. యువజన రంగానికి బడ్జెట్ లో మరిన్ని నిధులు కేటయించాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల ప్రస్తావన బడ్జెట్ లో లేకపోవడం దుర్మార్గమన్నారు. బడ్జెట్ ను పున:సమీక్షించి అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

NN NEWS
నగర నిజం

# -పార్టీ బలోపేతానికి కృషి చేస్తా - పంతంగి రాజ్ భూపాల్ గౌడ్

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తోపాటు డాక్టర్ లక్ష్మణ్, ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్





రాజేంద్రనగర్, మార్చి 19(నగరనిజం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా తన కల్పించిన ఈ అవకాశం తో జిల్లాలో పార్టీ ని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ప్రకటించారు. బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించినందుకు గాను బుధవారం నాడు కేంద్ర మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తోపాటు,బీజేపీ జాతీయ నేత డాక్టర్ లక్ష్మణ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తనపై ఎంతో విశ్వాసముంచి పార్టీ జిల్లా అధ్యక్ష పదవి అప్పగించినందుకు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధ్యక్షుడిగా రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీని మరింతగా బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. ఇందుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరినీ కలుపుకొని పోతానని రాజ్ భూపాల్ గౌడ్ ప్రకటించారు. మరోవైపు పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన రాజ్ భూపాల్ గౌడ్ కిషన్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్ తోపాటు ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి అభినందనలు తెలిపారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజ్ భూపాల్ గౌడ్ కు స్వీట్ తినిపించి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

**రాజ్ భూపాల్ గౌడ్ ను సన్మానించిన ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి**

మరోవైపు భారతీయ జనతా పార్టీకి రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం



బడంగ్పేట్ మార్చి 19 (నగరనిజం) బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అసెంబ్లీలో ఆమోదించడం ఏస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నందుకు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గడ్డి అన్నా రం ఫ్రూట్ మార్కెట్ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి బడంగ్ పేట్ చౌరస్తాలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఏ రాష్ట్రం లో చేయని విధంగా కులగణ సర్వే చేసి,బీసీలకు 42శాతం,ఎస్సీ వర్గీకరణకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీ సాక్షిగా చట్టబద్ధం చేయటం హర్షనీయమన్నారు బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి పారిజాతా రెడ్డి. 31ఏళ్ల సుధీర్ఘ ఎస్సీల పోరాటానికి కాంగ్రెస్ చేయూతనందించింది. బీసీలకు అన్ని ఉద్యోగ, ఉపాధి, రాజకీయాల్లో 42శాతం కోటా దక్కటం ఆయా ఉపకులాలకు న్యాయం జరిగిందన్నారు.రాజీవ్ యువ వికాసం ద్వారా యువత, కుల వృత్తులను రూ. 4లక్షలు సహా సబ్సిడీతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక భరోసా ఇచ్చిందని పారిజాత నర్సింహారెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే ఒక భరోసా అని పారిజాతా తెలిపారు.సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని పారిజాత అన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా చారిత్రాత్మక బిల్లులను తీసుకురావడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి హెల్మెటి అమరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్స్ ఒంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారు మనోహర్, రాళ్లగూడెం, శ్రీనివాస్ రెడ్డి, ఎర్రజైహింద్, కాంగ్రెస్ నాయకులు ఏదుల ప్రతాపరెడ్డి గట్టు బాలకృష్ణ, సుభాన్ యాదవ్, జంగయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

NN
NEWS
నగరనిజం